ఆంధ్ర పత్రిక వార్షిక చందా
వి.పి. ... రు. [illegible]
6 నెలల చందా ... „ [illegible]
సంవత్సర చందా ... „ 15-60 న్యా.
భారతి
వి.పి. ... రు. 1 00
6 నెలల చందా ... „ 6 00
సంవత్సర చందా ... „ 12 00

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118
FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం 51 : సంచిక 106
శుక్రవారం 17-7-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

కె. వీరంగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
దెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

శాసనసభలో మంత్రి శ్రీమతి సదాలక్ష్మి బేషరతు క్షమాపణ

సంక్షేమశాఖ వ్యవహారాల పైసభ్యులకు తప్పుడు సమాచారం ఇచ్చిన ఫలితం

ఈ పొరపాటు మొదటిసారి కాదని సభాపతి శ్రీ సుబ్బారెడ్డి మందలింపు

('ఆంధ్రపత్రిక ప్రతినిధి') హైదరాబాదు, జూలై 16 :

సభవారికి ఈ నెల 7 న ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ పొరపాటు సమాచారం ఇచ్చినందుకు సాంఘిక సంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి నేడు శాసనసభలో క్షమాపణ వెల్లడించారు. "ఇలా చేయడం మీకు ఇది మొదటిసారికాదు. ఇదివరలో రెండుసార్లయింది. ఇప్పుడు మూడవసారి జరిగింది. పైగా మీ రిచ్చిన సమాధానాన్ని సమర్థించుకోవాలని చూస్తుండడం వింతగా వున్నది," అని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గట్టిగా మందలించారు.

సభ హైదరాబాద్ దృష్ట్యా బేషరతుగా క్షమాపణ చెప్పుకోవాలని ఆదేశించగా శ్రీమతి సదాలక్ష్మిలేచి సభవారికి క్షమాపణ చెప్పుకున్నారు. అంతటితో ఈ సమస్య ముగిసినట్లు ప్రకటించబడింది.

అసలు ఈ గొడవ మహిళా సంక్షేమశాఖాధికారులకు సంబంధించినది. ప్రశ్నోత్తరాలు పూర్తికాగానే సభాపతి శ్రీ సుబ్బారెడ్డి నిన్న సభనదుట వుంచబడిన ప్రకటన విషయమేదీ ఏమయినా చెప్పదలచుకున్నారా? అని శ్రీమతి సదాలక్ష్మిని ప్రశ్నించారు. ఆమె జవాబిస్తూ మహిళా సంక్షేమశాఖ వ్యవహారాలకు సంబంధించిన ప్రశ్న ఒకటి జూలై 7 న వేయడం, దానికి తమవద్ద వుండిన సమాచారం ఆధారంగా జవాబివ్వడం జరిగిందన్నారు.

ఆ ప్రశ్నలో రెండు అంశాలు వున్నాయి. ఒకటి ఆ శాఖలో అసంతృప్తికరమైన పరిస్థితులు రెండవది ఆ శాఖ "వైదొలగు గావించిన అవకతవకలు పొరపాట్లు"గురించి ఆమె ఇచ్చిన జవాబు సభ్యులకు సందేహాలు కలిగించింది. ఎందుకంటే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పేర్కొన్న అవకతవకలు, పొరపాట్లు గురించి ప్రభుత్వం నియమించిన దర్యాప్తుసంఘం విచారణచేస్తూందనే అభిప్రాయంలో ఆమె వున్నది. కాని నిజానికి ఆ సంఘం ఆ శాఖ నిర్వహణ కట్టుదిట్టం చేయడానికి సిఫార్సులు మాత్రమే చేయవలసి వున్నది. ఇక ఈ పొరపాట్లు, అవకతవకలు, వేవాటినిగురించి వేరే దర్యాప్తును ఇతరులు పూనిస్తున్నారు.

దానిపై నిన్న ముఖ్యమంత్రి ఒక సమగ్ర మయిన ప్రకటనను ఇచ్చారు. అది అసలు పరిస్థితిని స్పష్టంచేసింది. సభాపతి మంత్రిణికి సంజాయిషీ పూర్తి యదార్థాలు సేకరించి సభవారికి నివేదించమన్నారు. ఇప్పుడు పరిస్థితి స్పష్టమయింది. ప్రభుత్వం నియమించిన సంఘం చేస్తున్న పనివేరు. అది ఆ శాఖ నిర్వహణకు సలహానివ్వడంగురించి.

ఇలా తమ జవాబు సభ్యులలో సందేహాలు కలిగించినందుకు శ్రీమతి సదాలక్ష్మి వివరం వెల్లడించారు. అయినా ఇదొక్కటే మినహాయించి ఇచ్చివున్న యదార్థాలు సక్రమమైనవే నన్నారు.

సభాపతి కల్పించుకుని "ఏ భృత్యుని పొక్కులకయినా భంగం కలిగితే మందలించడం నాకు సంతోషకరంకాదు. మంత్రులు సరియైన సమాచారం ఇవ్వాలనే నా ఆతురత సభ్యులు ఈ సంగతి దృష్టిలో వుంచుకుని సక్రమంకాని, తప్పు సమాచారాన్ని మంత్రి ఇవి నపుడు ఏంచేయాలో తేల్చాలి." అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆయన ప్రశ్నలోనే ఇంతకథ జరిగింది. మంత్రిణి తమ వివరాలు వెల్లడించారు గనుక ఇక ఈ వ్యవహారం ముగిసినట్లు ప్రకటించాలని కోరారు, కాని సభాపతి సభ హోదా దృష్ట్యా మంత్రిణి బేషరతు క్షమాపణ ఇవ్వాలన్నారు. శ్రీమతి సదాలక్ష్మి లేచినుంచుని క్షమాపణ వెల్లడించారు. తప్పు సమాచారం అందించడం తమ ఉద్దేశం ఎన్నడూ కాదన్నారు.

కామన్వెల్త్ ప్రధానుల సభలో మనదేశం తరఫున పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, రేడియో సమాచారశాఖమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గౌరవార్థం. లండన్‌లోని భారత హైకమీషనర్ డా. జీవరాజ్ మెహతా ఈ 10 వ తేదీన విందు ఇచ్చారు. ఆ విందుకు హాజరైన బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్‌తో, శ్రీ కృష్ణమాచారి ముచ్చటిస్తున్న దృశ్యం. (యు. పి. ఐ.)

కామన్వెల్తు ప్రధానుల ప్రకటనలో పాక్ భారత్ సమస్యల ప్రస్తావన

దక్షిణలోడీసియాకు అధికసంఖ్యాకుల ప్రభుత్వం ప్రాతిపదికగా స్వతంత్ర ప్రతిపత్తి

లండన్, జూలై 16:

కామన్వెల్తు ప్రధానుల సమావేశానంతరం నిన్న చేయబడిన ప్రకటనలో భారత్ పాకిస్తాన్లమధ్యగల సమస్యలు స్నేహభావంతో పరిష్కరించుకోబడగలవనే ఆశ వెల్లడించబడింది.

కామన్వెల్తులోని రెండు దేశాలకు సంబంధించిన ఒక వ్యవహారాన్నిగురించి ఇట్టి ప్రకటనలో పేర్కొనటం ఇదే మొదటిసారి.

18 దేశాల ప్రతినిదులు 7 రోజుల చర్చల అనంతరం, నిన్న 8 గంటలసేపు తీవ్ర తర్జన భర్జనలు జరిపి 2000 మాటలతో ఈ సుదీర్ఘ ప్రకటనను రూపొందించారు. ప్రపంచ రాజ్యకూటాలనుధ్య సంబంధాలు, నిరాయుధీకరణం, కామన్వెల్తు వ్యాపార ఆర్థిక విషయాలు, ప్రపంచ ఆర్థికసమస్యలు, మలేషియా, సైప్రస్, దక్షిణ రొడీసియా, బ్రిటిష్ గయానా, దక్షిణాఫ్రికాలో జాతివివక్షత ఆగ్నేయ ఆసియాలో అశాంతి, చైనాతో సంబంధాలు సోవ్యిట్లు సంబంధాలు మొదలైనవికూడా ఈ ప్రకటనలో ప్రస్తావించ బడినాయి.

భారత్ పాకిస్తాన్లకు సంబంధించి ఈ ప్రకటనలోగల భాగం ఇట్లా వుంది: పాకిస్తాన్ అధ్యక్షుడు, భారత్ ప్రధానమంత్రి చేసిన బహిరంగ ప్రకటనలను ఈ ప్రధానమంత్రులు సంతృప్తితో గమనించారు. ఈ దేశాలమధ్య సమస్యలు స్నేహభావంతో పరిష్కరించుకోబడగలవనే ఆశను వెల్లడించారు.

దక్షిణ రొడీషియా విషయమై ప్రకటనలో ఇట్లావుంది: దక్షిణ రొడీషియా త్వరలోనే అధికసంఖ్యాకుల పరిపాలన ప్రాతిపదికపై స్వతంత్ర రాజ్యంగా కామన్వెల్తులో సభ్యత్వం పొందాలని అందరి అభిప్రాయం డిటెన్షన్లోనూ, కారాగారాలో నూ ఉన్న ఆఫ్రికన్ నాయకులు విడుదల చేయబడాలనీ. నాయకులందరూ, వారి హింసగుదా లూ దౌర్జన్యానికి దిగరాదనీ విజ్ఞప్తి చేయటమైనది,

అక్కడి అల్పసంఖ్యాకులకు వారి ప్రయోజనాలు రక్షింపబడతాయనే ధైర్యం కల్గించవలసిన అవసరత కలదని గుర్తించటమైనది.

ఆదేశపు స్వాతంత్ర్యాన్నిగురించి చర్చించేందుకుఆ ప్రధానమంత్రినికలుసుకొనేందుకుప్రయత్నిస్తున్నట్లు బ్రిటిష్ ప్రధాని తెలియజేశారు. స్వాతంత్ర్య చర్చలలో ఆ దేశంలోని అన్నిపార్టీలనాయకులూ పాల్గొనే అవకాశం ఉండాలని మిగతా ప్రధానులు అభిప్రాయపడ్డారు. మిగతావారు వెల్లడించిన అభిప్రాయాలను దక్షిణరొడీషియా ప్రధానికి తెలియజేస్తామని ప్రకటించారు.

దక్షిణాఫ్రికా జాతివివక్షత, ఆర్థిక ఆంక్షలు అమలుచేయటంగురించి ప్రకటనలో ఇట్లావుంది : దక్షిణాఫ్రికా రిపబ్లిక్ ప్రభుత్వం అనుసరిస్తున్న జాతివివక్షతా విధానాన్ని ఈ ప్రధానమంత్రులు మరోసారి ఖండిస్తున్నారు. ఆర్థిక ఆంక్షలు విధించడము. ఆయుధాల సరఫరా ఆపుచేయటమే దక్షిణాఫ్రికాను దారికి తీసుకురానటానికి తగిన ఒకే ఒకమార్గమని కొందరు భావించారు. ఆర్థిక ఆంక్షలయోజనంగురించి, ఒత్తిడి చర్యలద్వారా జాతివివక్షతను మార్పించ ప్రయత్నించటం ఎంతవరకూ సక్రమమూ. సాధ్యమూ అన్నిదానినిగురించి కామన్వెల్తు దేశాలలో అభిప్రాయభేదాలు ఉన్నట్లు గుర్తించడమైనది.

ప్రపంచరాజ్యసమితి పలు పర్యాయాలు గర్హించిన, ప్రపంచ ప్రజలంతా నిరసించిన ఈజాతి వివక్షతావాదానాన్ని నిర్మూలించుకోవలసిందని ఈప్రధానులు దక్షిణాఫ్రికాను ఏకగ్రీవంగా కోరుతున్నారు.

బ్రిటన్ పలసల స్వాతంత్ర్యం

బ్రిటన్ ఆధీనంలో వున్న దేశాలు స్వాతంత్ర్యం పొందటానికి ఏవిధంగా ముందంజ వేస్తున్నదీ వివరిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం తెలియజేసిన అంశాలు ఈ ప్రకటనలో పొందుపరచబడినాయి. ఈ అధీన ప్రాంతాలను స్వతంత్రప్రతిపత్తి తీసుకుపోయే బాధ్యత, అధికారమూ బ్రిటనుకే వుండాలని ఇతర ప్రధానులు అంగీకరించారు.

అయితే బ్రిటిష్ గయానా. దక్షిణ రొడీషియాల సమస్యలు శీఘ్రమే పరిష్కారం కావాలని వారు తమ అభిలాషను వెల్లడించారు.

పోర్చుగల్లు వలసల విషయంలో, ఆదేశం ప్రజల స్వయంనిర్ణయ సిద్ధాంతాన్ని అంగీకరించడంకు ప్రధానమంత్రులు ఈ ప్రకటనలో వివరాల వెల్లడించారు.

స్వాతంత్ర్య సమగ్రతలను సంరక్షించుకొనటానికి మలేసియా చేస్తున్న ప్రయత్నాలకు ప్రధానమంత్రులు, ఈ ప్రకటనలో, తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

దక్షిణ, ఆగ్నేయ ఆసియాలలోచైనాకుగల విశేషప్రాధాన్యతగురించిప్రధానులు చర్చించారు. చైనాతో సంబంధాల గురించీ, సమితిలో చైనా ప్రాతినిధ్యంగురించీ కూడా చర్చించారు. ఆగ్నేయాసియాలోని ఇతర ప్రాంతాలలో నిరంతర ఉద్రిక్తతవట్ల వారు ఆందోళన వెల్లడించారు. ఆ ప్రాంతంలో న్యాయమైన శాంతియుతమైన పరిష్కారాన్ని సాధించి స్థిమితాన్ని ఏర్పరచేందుకు తోడ్పడే సమస్త చర్యలకూ తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

జాతిసామరస్యం కామన్వెల్తు కర్తవ్యంపై కెనడా ప్రధాని పియర్సన్ తయారు చేసిన ప్రకటనను ఈ ప్రకటనలో పొందుపరిచారు.

కామన్వెల్తు దేశాలన్నిటికీ సంబంధించిన విషయాలపై సరియైన సమాచారాన్ని సమకూర్చేందుకూ, కామన్వెల్తు సంబంధాలను పెంపొందించేందుకు ఇప్పుడు పని స్తున్న అధికార లసచివాలయాన్ని కృషిని సమన్వయం చేసేందుకు ముందు ముందు కామన్వెల్తు సమావేశాలకు ఏర్పాట్లు చేసేందుకూ కామన్వెల్తు కార్యాలయాన్ని ఒకదాన్ని నెలకొల్పేందుకు ఆగిన ప్రతిపదికను రూపొందించవలసిందిగా ప్రనులు ఘానా ఉద్యోగులకు ఆజ్ఞాపించారు. ఈ కార్యాలయం కామన్వెల్తు దేశాలు ఇచ్చేడబ్బులతో, ఆ దేశాలు వారితో కూడిన సిబ్బందితో కామన్వెల్తు ప్రభుత్వాలన్నిటికీ 'సేవ' చేస్తుంది. కామన్వెల్తుదేశాల మధ్య సహకారానికి చిహ్నంగా వుంటుంది.

"శాస్త్రి ఆయూబ్ ప్రకటనల ప్రసక్తి ప్రమాదకరం"

టి. టి. కే. హెచ్చరిక : గత్యంతరంలేక ఒక వాక్యం ఉదాహరింపుకు సమ్మతి

లండన్, జూలై 16:

భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్‌లు బయటచేసివున్న ప్రకటనలనుగూర్చిన ప్రసక్తిని కామన్‌వెల్తు ప్రధానుల అధికార ప్రకటనలో తెచ్చిపెట్టాలని గతరాత్రి ఈ సభకు హాజరైన ప్రధానులలో అధికసంఖ్యాకులు కోరినందువల్ల భారత ప్రతినిధి శ్రీ కృష్ణమాచారి అందుకు ఆమోదించక తప్పలేదని తెలియవస్తున్నది.

అయితే ఈ సందర్భంలో శ్రీ కృష్ణమాచారి తమ ప్రసంగంలో కామన్‌వెల్తుదేశాల మధ్య తగాదాలనుగాని, లేక కామన్‌వెల్తుదేశాల అంతరంగిక సమస్యలనుగాని ఈ ప్రకటనలో ఉదహరించడం కామన్‌వెల్తు ప్రధానులసభ సంప్రదాయాలకు విరుద్ధమని హెచ్చరిక చేశారు. అంతేగాక ఇప్పుడు భారతప్రధాని, పాకిస్తాన్ అధ్యక్షుడు చేసిన ప్రకటనలకు సంబంధించిన వాక్యాన్ని ఈ ప్రకటనలో చేర్చడం వల్ల మేలు కన్నా చెరుపు ఎక్కువగా జరగవచ్చునని ఆయన హెచ్చరించారు.

కామన్‌వెల్తు ప్రధానుల సమిష్టి ప్రకటనలో భారత్ పాకిస్తాన్ సమస్యలను గూర్చిన ప్రస్తావన జరగడం ఇదే ప్రథమం. పూర్వం గూడా ఇటువంటి ప్రయత్నాలు జరిగాయి గాని, శ్రీ నెహ్రూ అంటూ సభలోవున్న కారణంచేత ఈ ప్రధాన మంత్రులు కామన్‌వెల్తు సంప్రదాయాన్ని భంగపరచక దానినే అంటిపెట్టుకు కూర్చోనసేవచ్చింది.

అయితే పాకిస్తాన్ ఈ ప్రకటనలో "కాశ్మీర్" అన్న పదాన్నిగూడా వాడాలని కోరిందిగాని అది మాత్రం జరగలేదు. భారత హైకమిషన్ వర్గాలవారు చెబుతున్న దానిబట్టి తీసమిష్టి ప్రకటన ముసాయిదాపై నిన్న జరిగిన చర్చలలోగూడా పాకిస్తాన్" తుది ప్రకటనలో కాశ్మీర్ విషయం ప్రస్తావించబడాల్సిన మాటే అనుచానంగా వస్తున్న ఆచారమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ప్రధానులంతా అంగీకరించారు. పాత సంప్రదాయాన్ని పాటించాలని, దాన్ని భంగపరచరాదని అంగీకరించారు.

కాశ్మీర్ సంగతివిగనుక ఈ సమష్టి ప్రకటనలో ఎత్తితే కామన్‌వెల్తు దెబ్బతింటుందని శ్రీక్ కృష్ణమాచారి హెచ్చరించారు.

నిన్నటి సమావేశంలో పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ ఒక ముసాయిదా ప్రకటనను సభ్యులకు అందజేశారు. అందులో కాశ్మీర్ ప్రస్తావనవుంది. సమష్టి ప్రకటన కాశ్మీర్ సమస్యను పేరుపెట్టి పేర్కొనకపోయినా, భారత పాకిస్తాన్‌ల అభిప్రాయ భేదాలను గురించి కొంతమంది ప్రధానులు వ్యక్తం చేసివున్న అభిప్రాయాలనైనా అందులో పేర్కొనాలని ఆయన పట్టుబట్టారు.

పాకిస్తాన్ అధ్యక్షుని ముసాయిదాలో "కాశ్మీరుతోసహా భారత పాకిస్తాన్‌లమధ్యవున్న తగాదాలను ప్రధానమంత్రులు ఆలోచనతో గమనిస్తున్నారు. ఈ సమస్యలు పరిష్కారం కాగలవని ఆశిస్తున్నారు" అని వుంది.

కొందరుమంది ప్రధానులు వెల్లడించిన అభిప్రాయాలనుగూర్చి సమష్టి ప్రకటనలో పేర్కొనడంవల్ల రాగల ప్రమాదం ఏమీ లేదని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సిరాలియోన్ ప్రధానులు వాదించినట్లు తెలుస్తున్నది.

శ్రీ కృష్ణమాచారి ఇందుకు అభ్యంతరం చెప్పారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండు, సిరాలియోన్‌ల ప్రధానులతో తాను ఏకీభవించలేనని ఆయన అన్నారు.

కాని చివరికి కొంతమంది ప్రధానమంత్రుల సౌహార్దభావాన్ని గురించిన వాక్యాలు ప్రకటనలో ఉదహరింపబడటానికి అంగీకరించారు.

కెన్యాలో ప్రతీకార చర్యలు జరగవు

లండన్ ఉదంతంపై కెన్యట్టా వ్యాఖ్యానం

నైరోబి, జూలై 16 : లండన్‌లో తనమీద జరిగిన అత్యాచారాన్ని గురించి కెన్యాలో ఎటువంటి ప్రతీకారచర్యలు కొనసాగవని గతరాత్రి శ్రీ కెన్యట్టా రేడియో ప్రసంగం విశదం చేశారు.

"వాయిస్ ఆఫ్ కెన్యా"లో ఆఫ్రికా సర్వీసులో ఈ ప్రసంగం ప్రసారం చేయబడింది. ఇందులో ఆయన ఇట్లా అన్నారు: నేను సుఖంగావున్నాను. నామీద అఘాయిత్యం జరిగినటువంటి వ్యక్తివంటివాళ్లు ఉన్నారు. అటువంటి పరాధులకు దిగవద్దని నేను కెన్యాప్రజలను కోరుతున్నాను. నామీద అఘాయిత్యం జరిగినటువంటి వ్యక్తివంటి వ్యక్తులకు లభ్రికన్ లంటేద్వేషం. అయితే ఇది జరిగిందని కెన్యాలో ప్రతీకార చర్యలకు దిగరాదు తనివని. కెన్యాప్రజలు శాంతితో జీవించాలని నేను కోరుతున్నాను."

సోవియట్ అధ్యక్షుడుగా శ్రీ మికోయాన్ ఎన్నిక

పార్టీ కేంద్రసంఘం కార్యదర్శిగా బ్రెజ్నేవ్

మాస్కో, జులై 16 : ప్రధానమంత్రి శ్రీ కృశ్చేవ్ సిఫార్సుపై శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌ను సోవియట్ అధ్యక్షపదవినుంచి తప్పించి, ఆయన స్థానే శ్రీ అనస్తాస్ మికోయాన్‌ను ఎన్నుకున్నారు.

'సుప్రీం సోవియట్ కడపటి సమావేశం'లో శ్రీ కృశ్చేవ్, శ్రీ మికోయాన్ నామినేషన్‌ను దాఖలుచేశారు. ఈ మార్పును రష్యా పార్లమెంటు ఆమోదించింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం కార్యదర్శి పార్టీ కార్యకలాపాలను దీక్షగా నిర్వర్తించేందుకు వీలుగా శ్రీ బ్రెజ్నేవ్‌ను అధ్యక్షపదవినుంచి తప్పించటం జరిగింది. 1963 జూన్‌లో ఆయన యీ పదవికి ఎన్నిక అయినారు.

సోవియట్ అధ్యక్షపదవికి శ్రీ మికోయాన్ యోగ్యుడైన వ్యక్తిగా, శ్రీ కృశ్చేవ్ అభివర్ణించారు. ఆధునికీకృత యీ పదవిని, సుప్రీం సోవియట్ ప్రెసీడియమ్ అధ్యక్షపదవిగా వ్యవహరిస్తారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీలో పూర్తి కాలాన్ని వినియోగించి పనిచేయటానికి శ్రీ బ్రెజ్నేవ్ అవసరమని శ్రీ కృశ్చేవ్ చెప్పారు.

ప్రధాన ఉపప్రధాని పదవినుంచి తప్పించబడిన శ్రీ మికోయాన్, యీ నూతన పదవిని జయప్రదంగా నిర్వహించగలరన్న విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ శ్రీ కృశ్చేవ్ శుభాకాంక్షలు తెలిపారు.

ఒకప్పుడు రష్యన్ జారు చక్రవర్తులు మూర్ఖాభిషిక్తులైన భవనంలో గుమిగూడిన అశేషజన సమూహాన్ని ఉద్దేశించి శ్రీ మికోయాన్ ప్రసంగిస్తూ "వారో మీరుంచిన విశ్వాసాన్ని నిలబెట్టేందుకు చేతనైనంతగా నిజం విజయంకోసం మీతోకలిసి పనిచేయటానికి శక్తికొద్దీ కృషిచేస్తాను" అని శపథం చేశారు.

ఆ తరువాత హాలులో అంతటా చిరునవ్వులతో కరతాళధ్వనులు జరిగాయి. కాని శ్రీ బ్రెజ్నేవ్ నియామకమప్పుడు కనిపించినంత ఆప్యాయత, —ఆనందధ్వనులు,ఆలింగనలు — యిప్పుడు గోచరించలేదు.



శ్రీ మికోయాన్.

4-వ ప్రణాళికలో సోమశిల ప్రాజక్టుకు స్థానం

రు 5 కోట్లు కేటాయించనున్నట్లు మంత్రి ప్రకటన

హైదరాబాద్, జూలై 16:

నెల్లూరుజిల్లాలో సోమశిల ప్రాజక్టును నిర్మించనున్నట్లు నేడు శాసనసభలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు. నాల్గవప్రణాళికలో ఇందుకోసము 5 కోట్ల రూపాయలు కేటాయించదలచినట్లుకూడా ఆయన తెలియజేశారు.

శ్రీ స్వర్ణ వేమయ్య ప్రశ్నకు సమాధానముగా సోమశిల ప్రాజక్టు ప్రతిపాదనను 1964 మేలో కేంద్ర జలవిద్యుత్ మండలి ఆమోదం నిమిత్తం పంపినట్లు చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానముగా నదీలోయ ప్రాజక్టులకు సంబంధించిన బృందములు కూడా 4 వ ప్రణాళికలో చేర్చుటకు సోమశిల ప్రాజక్టును సిఫార్సు చేసినట్లు మంత్రి చెప్పారు.

ఆలమూరువద్ద వంతెన

ఆలమూరువద్ద గౌతమిపై వంతెన నిర్మాణం 1965 సెప్టెంబరు నాటికి పూర్తి అవుతుందనీ, 1964 ఏప్రిల్ వరకు రు 1.32 కోట్లు ఖర్చు అయినాయనీ, 1964-65 లో రు 7.81 లక్షలు ఖర్చు కాగలవనీ శ్రీ పి. గున్నయ్యకు పబ్లిక్‌వర్క్సు మంత్రి తెలియజేశారు. టెండరిట్టడం పూర్తి అయి పైన కట్టడము జరుగుతోందని చెప్పారు.

రాత్రి విమాన సర్వీసు

శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానముగా టపా చేరవేతలుకు హైదరాబాద్‌లో రాత్రి విమాన సర్వీసు ఆగే అవకాశములేదని మంత్రి చెప్పారు.

జగ్గయ్యపేట, బోనకల్లు రైలు మార్గం

సిమెంటు కర్మాగారము స్థాపించదలచిన మందుకు జగ్గయ్యపేటనుంచి బోనకల్లుకు 16 మైళ్ళదూరం బ్రాడ్‌గేజి రైలుమార్గం నిర్మించవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు వారి సమాధానముకోసము ఎదురు చూస్తున్నట్లు పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీ సర్వేశ్వరరావుకు చెప్పారు. నాల్గవ ప్రణాళికలో రావచ్చని ఆయన అన్నారు.

కిన్నెరసాని ప్రాజక్టు

శ్రీ పి. గున్నయ్య ప్రశ్నకు సమాధానముగా కిన్నెరసాని ప్రాజక్టు మొదటిదశ 1965 డిసెంబరుకు పూర్తి అవుతుందనీ, ఇంచివరకు ఈ ప్రాజక్టుపై కోటి రూపాయలకు పైగా ఖర్చు అయిందనీ, వర్తమాన సంవత్సరం రు 73.50 లక్షలు ఖర్చు అయినదనీ పబ్లిక్‌వర్క్సుమంత్రి తెలియజేశారు ప్రాజక్టు నిర్మాణాలో జాప్యము జరుగుతున్నదనే ఆరోపణను ఆయన ఖండించారు.

ఖమ్మం, జూలై 15 : గ్రేండటివారం గుంటూరు నుది సుడుల ఫలితంగా సుమారు 75,000 మంది ప్రజలు నిరాశ్రయులైనారని తూర్పు పాకిస్తాన్ గవర్నరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

అభివృద్ధి పన్ను విధింపు

బిల్లుకు శాసనసభ ఆమోదం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 15 : ఇరిగేషన్ (అభివృద్ధి పన్ను విధింపు) సవరణబిల్లును నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆమోదించారు.

నేటి సభకు ఉపసభాపతి శ్రీ వాసుదేవ కృష్ణాజీ నాయక్ అధ్యక్షత వహించారు.

రెవిన్యూమంత్రి, చర్చకు సమాధానమిస్తూ రైతుల కోర్కెపైనే బిల్లును చేబట్టడమైనదన్నారు. ఇరిగేషన్ కార్యక్రమాలవల్ల లాభించగల భూముల స్వంతదారులనుంచి అడ్వాన్సుగా అభివృద్ధినిధి సేకరించడానికి వీలుగా చట్టాన్ని సవరించ తలపెట్టినామన్నారు. లాభంపొందగల భూమిలో నూటికి 60 వంతుల ప్రదేశంయొక్క స్వంతదారులు ఆ ప్రయోజనాన్ని పొందడానికి లిఖిత పూర్వకంగా అంగీకరించేషరతులోను, అవ్వన్ను మొదటిదఫాలో నాల్గింట మూడువంతులు నిర్ణీతకాలంలో చెల్లించగలషరతులో సవరణబిల్లు నిబంధన అమలుపరచబడుతుంది. చట్టం క్రింద భూస్వాములు తుదకు చెల్లించవలసిన అభివృద్ధి నిధులకు అడ్వాన్సు మొత్తాలను సరిచూడడమౌతుంది. ఈ చర్యల అమలుకే బిల్లు సవరించబడిందన్నారు.

నూటికి 60 వంతులు జరులు 66 వంతులకుమించి భూములుకలవారి ను ద్దేశించి రెవిన్యూమంత్రి ప్రతిపాదించిన సవరణను కొంత చర్చిస్తున్నట్లు సభవారు ఆమోదించారు.

బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని, బిల్లుపై ప్రజాభిప్రాయం తీసుకోవాలని ప్రతిపక్షంవారు తెచ్చిన సవరణలు వీగిపోయినవి.

అసెంబ్లీ వాయిదా

హైదరాబాద్, జులై 16: సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభ సమావేశాన్ని రేపటివరకు వాయిదావేశారు.

శాసనసభ 18 రోజుల 95 గంటల 25 నిమిషాలు సమావేశమైందనీ నక్షత్రము ప్రశ్నలు 520, అనుబంధ ప్రశ్నలు 1613 మామూలు ప్రశ్నలు 131 వున్నాయనీ సభాపతి తెలియజేశారు.

వర్గప్రకటనలు

వేలము నోటీసు

శ్రీకాకుళం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయమునందు 6-8-1964 తేది ॥ 3 గంటలకు ఒక మిలిటరీకెత్తు పాత పడ్డ జీపు APS 217 ను బహిరంగ వేలములో అమ్మబడును. జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయము, శ్రీకాకుళమునందు అన్ని పనిదినాలలో ॥ 10-30 నుండి సా॥ 5-00 గంటలలోపల బండిని పరీక్షించి, షరతులు, వివరము నిబంధనలు తెలుసుకొనవచ్చును.

డిస్ట్రిక్టు అగ్రికల్చరల్ ఆఫీసరు,
శ్రీకాకుళము.

రిజిస్టరు చిత్తమాట కొండమూలిక 24-7-64 పూర్ణిమనాడు పిం సాయంత్రం క్షీరంతోతినుటం చేఱబ్యరుం, లొమ్ముడికం, మగ్గు, పూపిరాడకపోవటం మొదలైన నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడి.

Manager, Shr Mahatma Nagababa Ayurvedashram, P.O. Chitrakot U.P.

జూనవలెను

ఆదోని మునిసిపాలిటీ

I వ గ్రేడ్ తెలుగు పండితులు, కమర్షియల్ ఇన్‌స్ట్రక్టరు ఉద్యోగములకు దరఖాస్తులను 20-7-64 తేదీలోగా చేరునట్లు కోరబడుచున్నవి.

అర్హతలు : తెలుగు పండితుడు గ్రేడ్ I.

బి.ఎ.ఎల్.టి., తెలుగు మెయిన్ లేక ఎస్.ఎస్.ఎల్.సి. బి.ఒ.ఎల్. పండిట్ (మెయిన్ లేక ఎస్.ఎస్.ఎల్.సి. విద్వాన్ 2-ఎ, తెలుగుమెయిన్ మరియు పండిట్ ట్రైనింగ్.

కమర్షియల్ ఇన్‌స్ట్రక్టరు : హయ్యర్ గ్రేడ్ టైపు రైటింగ్ మరియు షార్ట్‌హాండ్ (షార్ట్‌మన్) లతోపాటు టి.టి.సి.

జీతం : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ స్కేలు ప్రకారము యివ్వబడును.

(సం) సి. మంజునాథు, కమిషనర్.

గవర్నమెంటు డైరీఫారము సిద్ధరాంపురం

పశువుల వేలము నోటీసు

ఇదుమూలముగా అందరికి తెలియజేయడమేమనగా సిద్ధరాంపురం గ్రామములో వున్న గవర్నమెంటు డైరీ ఫారమునకు చెందిన పశువులు కొన్నింటిని 26-7-64 తేది ॥ 10 గంటలమండి ఫారము ఆవరణములో బహిరంగ వేలము చేయబడును. వేలములో పాల్గొనదలచినవారు పాట ప్రారంభము గాకమునుపే రు. 100/- ధరావత్తు చెల్లించి వేలములో ప్రవేశించవచ్చును. వేలము ముగిసిన తరువాత ధరావత్తు మొత్తము గెలుపొందినవారికి తిరిగి ఇవ్వబడును.

వేలమునకు సంబంధించిన వివరములు, ఫారము సూపరింటెండెంటు వారినుండి తెలిసికొనవచ్చును. వేలమునకు సంబంధించిన పశువు నిబంధనలకు సూపరింటెండెంటుగారు పూర్తి అధికారము పొందియున్నారు.

(సం) ఎల్. మోతిసింగ్,
సూపరింటెండెంటు,
క్యాటిల్-ఎమ్-డైరీ ఫారం,
సిద్ధరాంపురం, అనంతపురంజిల్లా.

లై. 32866 స్థాపితము: 1930 గ్రామ్స్: HAZARI

PHILIPS

వేసవికాలపుతీవ్రతను తగ్గించుకోండి దయచేసి మా షోరూమ్‌నకు విచ్చేయుడు

ఓరియంట్, ఉషా, క్రాంప్టన్, కానల్ రాలిస్ మరియు విజయ సీలింగ్ & టేబిల్ ఫాన్స్ మరియు ఇతర ఎలెక్ట్రికల్ సాధనములకు, దీపములకు

ఫిలిప్స్ ప్రొడక్ట్స్‌కు అథరైజ్‌డ్ డీలర్స్.

హోల్ సేల్ & రీటెయిల్ డీలర్స్:

జె. హజారిమల్ అండ్ కంపెనీ,
126, శ్రీనివాస నాయక్ సిటి, పి.బి. నెం. 2830, మద్రాసు-3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు

టెండరు నోటీసు

ఈ క్రింద తెలుపబడిన పనికి సీలువేయబడిన టెండర్లు చీఫ్ యింజినీరు (సివిల్), ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, 5-9-259, కింగ్‌కోఠీరోడ్, హైదరాబాద్ వారికి తేది 14-8-64 తేది సా॥ 3-00 గంటలకుగాని, అంతకుతోగాని చేరునట్లు కోరబడుచున్నవి.

పని పేరు	పనియొక్క సుమారు విలువ	ధరావతు సొమ్ము డిపాజిటు	టెండరుపెట్టు అమ్మబడు తేది	టెండరు పెట్టు ఖరీదు	కంట్రాక్టు యొక్క విధము
ఎగువసీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీముకు 2 నెం॥ లు వర్కెడ్ స్టీల్ పిన్‌స్టాకులు ఫ్రాబ్రికేషన్ & ఎరెక్షన్ లకులు	రు. 50,000	రు. 15-7-64	30-60	రు. K-2	

పనిచేయు ప్రదేశము విశాఖపట్టణం జిల్లాలోని నర్సీపట్నంరోడ్ రైల్వేస్టేషనుకు సుమారు 100 మైళ్లదూరములో సీలేరు ప్రాజెక్టు స్థలమున యున్నది.

టెండరు పత్రములయొక్క ఖరీదుకుగాను సొమ్ము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేక యేదైన ట్రెజరీ లేక సబ్-ట్రెజరీలోగాని లేదా "సూపరింటెండింగ్ యింజనీరు, సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, సీలేరు" వారి కార్యాలయమునగాని "పి. డబ్ల్యు. III అడిట్ తెమెటెన్షన్" అను ఖాతాలో "సూపరింటెండింగ్ ఇంజనీరు, సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, సీలేరు, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్" వారి పేరున జమకట్టబడవలెను. టెండరు ఫారములు ఖరీదు యే పరిస్థితిలోను తిరిగి చెల్లింపబడదు.

టెండరు పెట్టు 15-7-1964 తేదీలగాయతు చీఫ్ యింజనీరు (సివిల్), 5-9-259, కింగ్‌కోఠీ రోడ్, హైదరాబాదు వారి కార్యాలయమునగాని లేక "సూపరింటెండింగ్ యింజనీరు, సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, సీలేరు, విశాఖపట్టణం జిల్లా వారి కార్యాలయమునగాని పొందవచ్చును.

ఇంకను యింకా వివరము లేమైనను ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయమునుండి పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును.

టెలిగ్రాఫిక్ అడ్రసు: HYDRAULICS HYDERABAD

(సం) కె. వి. శ్రీనివాసరావు,
చీఫ్ యింజినీర్ (సివిల్.)

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం

నిర్ణయం జరగలేదని సంజీవరెడ్డి వెల్లడి

మద్రాస్, జులై 15 : విశాఖపట్నం, సేలం ఉక్కు కర్మాగారాల విషయంలో ఇంకా నిర్ణయం జరుగలేదని కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ చెప్పారు.

గోవా, హూస్పేట, విశాఖపట్నములలో స్థాపించదలచిన ఉక్కు కర్మాగారాల విషయంలో కేంద్రప్రభుత్వమువారు ఇంకా ఒక అభిప్రాయానికి రాలేదని ఆయన తెలియజేశారు.

జవళి పరిశ్రమల పనిగంటల పెంపు

వాణిజ్యశాఖ సూచనకు కార్మికశాఖ వైముఖ్యం

న్యూఢిల్లీ, జూలై 14: జవళి పరిశ్రమలో 'వారానికి 54 గంటలు పని' వుండాలని వాణిజ్య మంత్రిత్వశాఖ చేసిన సూచనకు కార్మికశాఖ వైముఖ్యం చూపినట్లు తెలిసింది.

ఈ దేశంలో 'వారానికి 48 గంటల పని' ఫ్యాక్టరీల చట్టం ప్రకారక నిర్ధారణ అయినట్లు అంతర్జాతీయ కార్మిక సంస్థకు తెలుసునని కనుక '54 గంటల వారం' అమలులో పెడితే ఆ సంస్థ విమర్శకు మనం గురి అవుతాము అని కార్మికశాఖ తెలిసింది.

అయితే వారపు పెంపును కొందరికి ఒక రోజునా, మరికొందరికి మరో రోజునా ఇవ్వాలన్న ప్రతిపాదనను మాత్రం యజమానులతోనూ పనివారితోనూ సంప్రతించి అమలులో పెట్టవచ్చునని కార్మికసభఅభిప్రాయపడింది.

వాణిజ్యశాఖ చేసిన ప్రతిపాదనలు ఈనెల 29, 30 తేదీలలో బెంగుళూరులో జరుగనున్న భారత కార్మిక మహాసభ 22-వ సమావేశంలో చర్చించబడతాయి.

బోనస్సు కమిషన్ నివేదికా, ధరల పరిస్థితి ఈ సమావేశపు అజెండాలో లేకపోయినప్పటికీ వాటిని గురించే చర్చలు అధికంగా జరగవచ్చునని అనుకొంటున్నారు.

ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరు

నోటిఫికేషన్

1964-65 సంవత్సరమునకు యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరునందు (ప్రారంభమగు పి.హెచ్.డి. కోర్సులకు (పరిశోధనలు) (పరిశోధనకు దరఖాస్తులు నిర్మితమైన ఫారములలో క్రింది సంతకపుదారునిచే కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాల్, యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరువారికి స్వంతం చిరునామా గల స్టాంపులుంటించబడిన కవరు పంపి ఉచితముగా పొందవచ్చును.

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది: 25 జూలై, 1964.

(సం) జి. గోపాలరావు, ప్రిన్సిపాల్.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ 62 వ జన్మదినోత్సవం సందర్భమున 15 వ తేది సాయంత్రం బాడ్మింటన్ పోటీలు స్టేడియంలో బహిరంగసభ జరిగింది. చిత్రంలో (ఎడమనుంచి కుడికి) శ్రీయుతులు కె. కామరాజ, కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, కేంద్ర ఉక్కుగనులమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆసీనులైవున్నారు.

కొత్తపంటదరలు: అసెంబ్లీలో కోర్కె

ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకొనకపోవడమే ఆహార దుస్థితికి కారణమని విమర్శ

హైదరాబాద్, జులై 16: బియ్యం, జొన్నలు, చక్కెర వంటి నిత్యజీవితావసర పదార్థాలవ్యాపారాన్ని ప్రభుత్వమే వహించి సరసమైన ధరలకు ప్రజలకు సప్లయి చెయ్యడానికి చర్యలుతీసుకోవాలని కోరుతూ జులై 10 వ తేదీన శ్రీ ఏ. రామచంద్రారెడ్డి (కమ్యూనిస్టు-మితవాద వర్గం) ప్రతిపాదించిన అనధికార తీర్మానం పై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నేడు కూడా చర్చ కొనసాగింది.

స్వతంత్రవర్గం ఉపనాయకుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు మాట్లాడుతూ ప్రస్తుతపు పంపిణీ విధానంవల్ల పరిస్థితి మరింత అధ్వాన్నమై నడచన్నారు.

ప్రభుత్వంవద్ద 50 లక్షల టన్నుల బియ్యం వున్నదని, చౌక దుకాణాలద్వారా బియ్యం అమ్మిస్తే క్లిష్టపరిస్థితిని దాటి గట్టెక్కవచ్చునని అన్నారు.

బ్యాంకులు బుణప్రదాన విధానంకూడా నేటి క్లిష్టపరిస్థితికి ఒక కారణమని చెప్పారు. వ్యాపారస్తులు తమ భారీ నిల్వలపై అప్పులు తెచ్చి నిల్వలను మాత్రం బైటికి పంపడం లేదన్నారు.

చౌక దుకాణాల నిర్వహణను, వాటిపై ప్రభుత్వం కంట్రోలును చాలామంది సభ్యులు నిశితంగా విమర్శించారు.

టోకు వ్యాపారస్తులు, పెద్దభూస్వాములు తమ నిల్వలను మార్కెట్టులకు తేవడానికి ప్రభుత్వము ఒత్తిడి చెయ్యకపోవడంపట్ల శ్రీ వి.కె. ఆదినారాయణరెడ్డి (కమ్యూనిస్టు) విచారం వెలిబుచ్చారు.

ప్రభుత్వమే ఆహారధాన్యాల వ్యాపారం సాగించడాన్ని శ్రీ జి.సి. కొండయ్య(కాంగ్రెస్) వ్యతిరేకించారు. రైతుకు గిట్టుబాటు ధరలను నిర్ణయించినట్లయితే అమ్మకానికి విడుదల చెయ్యకపోవడమంటూ వుండదన్నారు.

డాక్టర్ టి.వి.ఎస్. రజపతిరావు(కాంగ్రెస్) మాట్లాడుతూ అక్టోబర్ వంటతాలూకు బియ్యం వసీసధరలను ప్రభుత్వం ఇప్పుడే నిర్ణయించదగునన్నారు. లేకపోతే పరిస్థితి మరింత విషమించగలదన్నారు.

సీలింగ్ ధరలను ప్రభుత్వం నిర్ణయించి వాటి పట్ల ధాన్యం పేరకరించి నందువల్ల రాష్ట్రములో బియ్యం ధరలు పెరిగినవని శ్రీ కె. సీతయ్యగుప్త (కాంగ్రెస్) అన్నారు.

వస్త్రాల అనుభవంబట్టి అయినా కనీస, గరిష్ఠ ధరలు నిర్ణయించి ప్రయోజనంలేదని (గహించవచ్చునని, ఇతర అత్యవసర చర్యలు తీసుకోవాలని శ్రీ కె. సత్యనారాయణ (కమ్యూనిస్టు) చెప్పారు.

ప్రభుత్వం నిర్ణయాలను గట్టిగా అమలు పరచడమేలేదని శ్రీ కె. ఎస్. నారాయణ (కాంగ్రెస్) వాక్రుచ్చారు.

పెద్దరైతులు ధాన్యం దాస్తున్నారని శ్రీ టి. వి. రాఘవులు (కాంగ్రెస్) విమర్శించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్రుడు) మాట్లాడుతూ స్వప్రయోజకుల ఆధీనంలో పంపిణీ వుండడం, సహకార సంఘాలు చౌక దుకాణాలూ వారి చేతిలోనే వుండడం, ఆహార సమస్యకు తగుప్రాధాన్యాన్ని ప్రభుత్వ మివ్వకపోవడం నేటి సమస్యకు ముఖ్య కారణాలుగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రే ఆహార శాఖను తీసుకోవాలన్నారు.

దొంగనిల్వలపై మెరుపుదాడులుచేసి జప్తు చేసుకోడానికి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలని శ్రీ ఎమ్. ఎమ్. హషీమ్ (కాంగ్రెస్) సూచించారు. లేకపోతే పంపిణీని (రాజకీయ లక్ష్యాలకు వినియోగించుకోగలరన్నారు.

నేటి సభకు ఉపసభాపతి శ్రీ వాసుదేవ నాయక్ అధ్యక్షత వహించారు.

పోర్చుగల్‌పై వెలి తీర్మానం

ప్రపంచ విద్యాసభలో రాద్ధాంతం

జినీవా, జూలై 13 : ప్రపంచ విద్యాసమితి సభనుంచి పోర్చుగల్ బహిష్కరణకుగాను తాము తెచ్చిన తీర్మానంపై ఓటు జరగాలని ఆఫ్రికారాజ్యాలు పట్టుబట్టిన సందర్భంలో బ్రిటన్, అమెరికాలు, ఇతర పాశ్చాత్య రాజ్యాలు, లాటిన్ అమెరికాదేశాలు సభలోంచి లేచి వెళ్లిపోయినాయి.

అయితే కమ్యూనిస్టు దేశాలు, ఆఫ్రికా దేశాలు ఓటుకు చేయదంకోసం కూర్చుని వున్నాయి. తీర్మానంమీద ఓటు తీసుకునే ముందు సమితివిద్యా సాంస్కృతిక సంస్థ ప్రతినిధి కన్పించుకుని, ఈ తీర్మానం అక్రమమైనదని, నరమైనదికాదని అన్నారు.

ఆ తర్వాత ఓటింగు జరిగింది. తీర్మానానికి అనుకూలంగా 73 దేశాలు ఓటువేశాయి. 40 దేశాలు సభలో లేకుండా పోయినాయి. 7 దేశాలు ఓటు చేయలేదు. ఓటు చేయని దేశాలు: ఫిలిప్పైన్స్: కంబోడియా, చైనా, కొరియా, లావోస్ తాయ్‌లాండ్: వియత్నాం.

ఆ అనంతరం సమితి విద్యాసాంస్కృతిక సంస్థ ప్రతినిధి శ్రీ గాబ్రియల్ బెటూంయర్ మాట్లాడారు. ఈ మహాసభ సెక్రటేరియట్‌లో తమ సంస్థవుండజాలదని, వెంటనే ఉపసంహృతం అవుతుందన్నారు.

ఈ పరిస్థితిలో ఈ సమావేశం ఇరగడమో, జర్కిపోవడమో తేల్చేనిమిత్తం మహాసభ తాటూకు ప్రధానోద్యోగి విభాగాన్ని సమావేశపరుస్తానని సభాధ్యక్షులు అన్నారు.

పోర్చుగీసు ప్రతినిధి మదల్-మూరియా ఇరకాలియల్ డికోస్టా ఈ సందర్భంలో అందజేసిన ప్రకటనమీద సభాధ్యక్షులు చదివారు.

అందులో అమె తమ ప్రతినిధి వర్గం ఈ సభలో పాల్గొనలేదని, వెంటనే ఉపసంహృతం అవుతున్నదని తెలియజేశారు. ఆఫ్రికా రాజ్యాలతీర్మానం అక్రమమైనదన్నారు.

ఆంధ్ర ముఖ్యమంత్రితో బషీర్‌బాబా చర్చలు

మద్రాసు, జూలై 16: ప్రసిద్ధ సాయితత్వ ప్రచారకులు బషీర్‌బాబా హైద్రాబాద్‌లో బదు రోజులుండి, కడపలో తల పెట్టిన లక్ష్యార్చన మొదలైన కార్యక్రమాలు గురించి ప్రముఖులతో చర్చించి నేటి ఉదయం విమానంలో ఇప్పుడిక్కడికి వచ్చారు. ఈ రాత్రి కడప వెడుతున్నారు. రాజధానిలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారితో ఆధ్యాత్మిక విషయాలు గురించి ముచ్చటించారు. కడపలో తలపెట్టిన కార్యక్రమానికై ముఖ్యమంత్రి హార్దిక సహకారం వెలిబుచ్చారు. కొందరు మంత్రులువచ్చి బషీర్‌బాబాతో ముచ్చటించారు. మద్రాసులో వున్నప్పుడు మంత్రులు శ్రీ మద్రాడియార్, శ్రీ కక్కన్, సభాపతి శ్రీ చెల్లపాండ్యన్, ప్రపంచ సాయి ప్రచార సభ కార్యకర్తలు ఇతర రంగాలవారు ఆయనను దర్శించారు. కడపలో 20 వ తేదీనుంచి 30 వ తేదీవరకు జరిగే ఉత్సవాలలో దక్షిణ రాష్ట్రాలనుంచి వివిధ రంగాలవారు పాల్గొనవున్నారని తెలుస్తున్నది.

మహారాష్ట్రలో గోవా విలీనం

శాసనసభ సెప్టెంబర్ సమావేశంలో తీర్మానం

పాంజిమ్, జులై 15: గోవాను మహారాష్ట్రలో విలీనం చెయ్యడానికి అనువైన తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ దయానంద బందోడ్కర్ శాసనసభ సెప్టెంబరు సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు నేడు మహారాష్ట్ర గోమంతక్ పార్టీ కార్యదర్శి శ్రీ ఏం. ఎస్. ప్రభు ప్రకటించారు.

ఈ పార్టీయే ఇప్పుడు గోవాలో అధికారంలో వుంది.

పట్టుకురుపు చికిత్సా సంస్థకు రు 1252

మద్రాసు జూనియర్ చేంబర్ విరాళం

మద్రాసు, జూలై 12 : సమాజం, దేశం, ప్రపంచం అవసరాలు ఏమిటో తెలుసుకొని, వాటిని తీర్చడానికి యితశక్తి పాటుపడటం, యువజనులలో నాయకత్వం పెంచడానికి అవసరమైన లక్షణాలను అభివృద్ధి పరచటం తమ సంస్థ ప్రధానాశయాలని మద్రాసు జూనియర్ చేంబర్ అధ్యక్షుడు శ్రీ అశోక్ కుంభట్ నిన్నరాత్రి హోటల్ వోషియానిక్‌లో ప్రతికల వారికి చేసిన విందు సందర్భంలో తెలియజేశారు.

విందుకు జూనియర్ చేంబర్ సభ్యులు, పుట్టకురుపు చికిత్సా సంస్థ (అడయార్) డైరెక్టరు డా. ఎస్. కృష్ణమూర్తి, అమెరికా సమాచారశాఖకు చెందిన —శ్రీ సిర్కిన్ కూడా హాజరయ్యారు.

పుట్టకురుపు చికిత్సా సంస్థలో చికిత్స పొందుతున్న పేద రోగులకు ఆహార సదుపాయాలు కలిగించడానికి మద్రాసు జూనియర్ చేంబర్ తరఫున డా. ఎం. టి. మోహనరు. 1001 రు చొప్పున డా. కృష్ణమూర్తికి సమర్పించారు. చేంబర్ సభ్యుడు శ్రీ బి. బి. షా స్వయంగా రు. 251 విరాళం ప్రకటించారు.

శ్రీ అశోక్ కుంభట్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, జూనియర్ చేంబర్ అంతర్జాతీయ సంస్థ అని మనదేశంలో దానికి 46 శాఖలు కలవని చెప్పారు. మద్రాసు శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ, ప్రపంచ విత్త విద్యాంశాల సేవా సంస్థ మద్రాసు ప్రభుత్వ ఆస్పత్రితో విద్యార్థులకు ఒక వార్డు కట్టించడానికి పూనుకున్నప్పుడు, తమ శాఖ రు. 10 వేల విరాళం ఇచ్చిందనీ, దేశ రక్షణ నిధికి రు. 5 వేలు సమర్పించిందనీ, తెల్పారు. గత సంవత్సరం మద్రాసులో పిల్లల "కార్నివాల్" నిర్వహణకు కూడా తమ సంస్థ తోడ్పడిందన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించడేయడానికి కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెల్పారు.

డా. కృష్ణమూర్తి పుట్టకురుపు చికిత్సా సంస్థకు మద్రాసు జూనియర్ చేంబర్ ఇచ్చిన విరాళానికి కృతజ్ఞత తెల్పడిస్తూ, ఆ చికిత్సా సంస్థ చరిత్రను, అది సాధించిన అభివృద్ధిని సంక్షిప్తంగా తెల్పారు. చేంబర్ సభ్యులను పుట్టకురుపు చికిత్సా సంస్థకువచ్చి, అక్కడ జరుగుతున్న సేవను తిలకించవలసిందిగా ఆహ్వానించారు.

జూనియర్ చేంబర్ ప్రజా సంబంధాల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎల్. నారాయన్ వందన సమర్పణం చేశారు.

అంటువ్యాధుల వివారణ కేంద్రసహాయం హామీ

మద్రాస్, జూలై 13: కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టరు సుశీలాపయ్యార్ నేడుఅంటువ్యాధులనివారణకు కేంద్రంనుంచి సహాయం సంపూర్ణముగా అభించగలదని హామీఇస్తూ రాష్ట్ర ఆరోగ్య మంత్రులకు వ్రాసినట్లు చెప్పారు. కలరా వ్యాధి నివారణకు మైసూరు కేంద్రంనుంచి సహాయమేమీ కోరలేదనీ బహుశా నివారి అంటువ్యాధి అదుపులో ఉంచుటకు చర్యలు తీసుకొని ఉంటారని డాక్టర్ పయ్యార్ చెప్పారు. స్వగ్రామ నివారణ విషయంలో ఒక కమిషన్ కార్యక్రమం పై మద్రాస్ మైసూరు, ఆంధ్రప్రదేశులు ఎప్పుడైనా పచ్చిగట్టు లమై తెలియజేశారు.

శరావతి జలవిద్యుత్ ప్రాజెక్టు

న్యాయవిచారణకు నిజలింగప్ప తిరస్కృతి

బెంగుళూరు, జూలై 15 : శరావతిలోయ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్వహణను గురించి న్యాయవిచారణ జరిపించడానికి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప తిరస్కరించారు.

ఈ విషయంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఈ న్యాయవిచారణ జరిపించడానికి కారణం కన్పించదని ఆయన అన్నారు.

అయితే శాసనసభలో జరిగిన చర్చలో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులుగూడా (ప్రతిపక్ష లతోకలిసి ఈ న్యాయవిచారణ అవసరమని వాదించారు.

ముఖ్యమంత్రి జవాబు అనంతరం సభ నిరవధికంగా వాయిదాపడింది.

నిరక్షరాస్యతా నిర్మూలనం

ఆరవప్రణాళిక ఆశయాలు సాధించేటట్లు పథకాలు

న్యూఢిల్లీ, జూలై 13 : మూడవ పంచవర్ష ప్రణాళికాలం ముగిసేసరికి దేశపు జనాభా 49 కోట్లకు సుంచుతుందనీ, అందులో 14-15 ఏండ్ల ప్రాయంలోనివారు సుమారు 20 కోట్లమంది నిరక్షరాస్యులుగా వుంటారనీ ఇటీవలి అంచనాలవల్ల తేలింది.

ఈ నిరక్షరాస్యతా నిర్మూలనానికి అపారమైన సాధనసంపత్తి అవసరంకాబట్టి, విద్యా పథకాలు వేసేటాలు 6 వ ప్రణాళిక అంతమయేటట్లు క్రమానుగతమైన అభ్యాసాను ఏర్పరచాలని భావించుతున్నారు.

ఈరీత్యా నాల్గవప్రణాళిక కాలంలో 5 కోట్లమందికి అక్షరాస్యత కల్గించేందుకు 90 కోట్లు ఖర్చుపెట్టాలని ఒక ప్రతిపాదన వచ్చినట్లు తెలిసింది.

ప్రాథమిక విద్యాబోధనావకాశాలను తెగినట్లుగా విస్తృతంచేయటం ఒక ప్రధాన అంశం. ఈ 90 కోట్లు రూపాయలనూ కేంద్రప్రభుత్వమే ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు (గంథాలయాలు, పుస్తకాలు, విద్యాలయాలు వగైరా పొందుకు సమకూర్చాలి ఇందుకు మొత్తం 10 కోట్లు అవుతుందని అంచనా. అంటే నాల్గవ ప్రణాళికాకాలంలో దేశవ్యాప్తంగా నిర్మించవలసిన కార్యక్రమం అమలుచేయటానికి మొత్తం 100 కోట్లు ఖర్చు అవుతాయన్నమాట.

నాల్గవప్రణాళికాకాలంలో 5 కోట్లమంది, అయిదు. ఆరు ప్రణాళికాకాలంలో దాదా 7½ కోట్లమందికి అక్షరాస్యులు అయేటట్లుచేస్తే, 6-14 ఏండ్ల వయస్సువారికి పాఠ్యజనిత నిర్బంధ విద్యాబోధనా కార్యక్రమాల వ్యాప్తితో నిరక్షరాస్యతాసమస్య నిర్మూలమై పోగలదని ఇప్పటి భావన.

విదేశాంగ శాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జూలై 13 : భారత పాకిస్తాన్ల దేశీయాంగ మంత్రుల సమావేశం విషయమై భారత ప్రభుత్వానికి పాకిస్తాన్ నుంచి ఇంకా ఎటువంటి సత్సమాచారము రాలేదని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

లండన్‌లో అయూబ్-టి. టి. కే. సమావేశం అనంతరం వెలువడిన అధికార ప్రకటనలో ఈ సమావేశాన్ని ఈ నెలచివరలోనో, ఆగస్టు ఆరంభంలో జరిపించడానికి అంగీకారం కుదిరినట్లు తెలుపబడింది.

అప్పుడు ఈ సమావేశం జరగాలంటే పాకిస్తాన్‌నుంచి ఆహ్వానం రావాలని, ఈ రెండవ సభను పాకిస్తాన్‌లో జరపాలని మొదటిసారి ఢిల్లీలోజరిగిన ఉభయ దేశ దేశీయాంగ మంత్రుల సమావేశంలో నిర్ణయించబడి వుండటం ఇందుకు కారణమని ఈ ప్రతినిధి తెలియజేశారు.

క్రీడారంగం

ఇరాన్‌లో భారత మల్లుల ప్రతిభ: అజిత్ సమీక్ష

న్యూఢిల్లీ, జూలై 15 : భారత మల్లులు ఇరాన్‌లో రెండువారాలు పర్యటించి మంచి అనుభవం గడించారని, కాలుపట్టు, మెత్తయిత్తులలో ప్రావీణ్యం పెంచుకొన్నారని. ముఖ్యంగా సలుగుమల్లులు దాదాపు అన్నిపోటీలలోను విశిష్ట ప్రతిభ ప్రదర్శించారని భారత జట్టుమేనేజర్ గా వెళ్ళిన శ్రీ అజిత్ సింగ్ విలేకరులగోష్ఠిలో వెల్లడించారు.

సర్వశ్రీ మల్లులు ఒలింపిక్ పోటీలకు సిద్ధమౌతున్నందున ఇరాన్-భారత్ మల్ల విద్యాపోటీ జరుగలేదని, అది విచారకరమని ఆయన అన్నారు.

భారతీయులు మొత్తం 39 పోటీలలో పాల్గొని ఆరు పిత్తుచెయ్యడంద్వారా, 19 పాయింట్లు ద్వారా గెలుచుకొన్నారని, తొమ్మిది "డ్రా" అయినవి. దీనిలోపల ఓడిపోయినవి శ్రీ అజిత్‌సింగ్ వెల్లడించారు.

ఇరాన్‌లో సర్వాధునిక సదుపాయాలతో 50 జిమ్నాసియాములు ఉన్నవని చెప్పారు. ఒక్కొక్క జిమ్నాసియంలో మూడు మెత్తలు వున్నవనీ, ఒక్కొక్క జిమ్నాసియంలకు రోజూ దాదాపు పాతికమంది మల్లులు వచ్చి ప్రాక్టీసు చేసుకొంటారని తెలియజేశారు. ఇద్దరు శిక్షకులు వారి (పజ్ఞను స్వయంగా తిలకిస్తూ వుంటారన్నారు. సర్వశ్రీ మల్ల విద్యానిష్ణాతులు వారిని నియమిస్తుందన్నారు.

ఇరాన్ పోటీలలో (ప్రత్యేక (గతిభ చూపినవి శ్రీయుతులు ఉదయచంద్ (లైట్‌వెయిట్), జాత్ సింగ్ (మిడిల్ వెయిట్), మాల్వా (స్టయినెయిట్), బిషంబర్‌లాల్ (వాంటమ్ వెయిట్) శ్రీ అజిత్‌సింగ్ తెలియజేశారు.

క్వార్టర్ ఫైనలులో ప్రేమ్ జిత్‌లాల్

అమెరికన్ సాకోల్‌పై గెలుపు

రివర్‌ఫారెస్ట్, ఇలినాయిస్, జూలై 16 : నిన్న నిక్కడ అమెరికా క్లాకోర్ట్ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో భారత్ ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్ అమెరికన్ ఆటగాడు జార్జి సాకోల్‌పై 6-3,6-2 గేములలో గెలుపొంది క్వార్టర్ ఫైనల్సు చేరుకొన్నారు.

నిలుచి రాంపియన్‌షిప్‌ను గెలుచుకొన్న చక్ మెక్కిన్లీ విలియమ్ బాల్ అనే మరో అమెరికన్‌ను 6-2,6-0 గేములలో ఓడించి క్వార్టర్ ఫైనలులో ప్రవేశించారు.

హైదరాబాద్ బాస్కెట్ బాల్

హైదరాబాద్, జూలై 16 : హిందూ ముస్లిం యునైటెడ్ స్పోర్ట్స్ క్లబ్‌వారు డిస్ట్రిక్ట్ లీగ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న వి. కె. ధాగే బాస్కెట్ బాల్ టోర్నమెంటు నేడు పోటీలో నిన్న లాలాగుడా వర్క్‌షాప్ టీము పురుషుల జట్టు కాలిలు 5 బుర్రలు 20 పాయింట్ల తేడాతో గెలుపొందింది.

విశ్వ విద్యాలయ క్రీడాకారులు

వయసుపై ఆంక్ష

న్యూఢిల్లీ, జూలై 14 : 5 సంవత్సరాల వైనా సెప్టెంబర్ ఒకటవతేదీ 25 కిలోల నిండిన విశ్వవిద్యాలయ విద్యార్థులు అంతర్విశ్వవిద్యాలయ పోటీలో పాల్గొనడానికి అనర్హులని ప్రకటించబడింది.

భారతదేశంలోని అనుబంధ విశ్వవిద్యాలయాలలో 18 ఉత్తర మండలంలోను, 14 తూర్పు, 11 పశ్చిమ, తొమ్మిది దక్షిణ మండలములలో చేర్చబడినవి. సిలన్, విద్యాలంకార (సిలన్) విశ్వ విద్యాలయాలు కూడా పై జాబితాలో కలవు.

పర్వతారోహణకు జపాన్ స్త్రీల జట్టు

నేపాల్ వెళ్ళనున్న వైనం

టోక్యో, జూలై 14 : జపాన్‌లోని మహిళ క్లబ్ 'ఎడెల్-వైస్ క్లబ్' రానున్న సంవత్సరాలలో నేపాల్ హిమాలయాల్లో అత్యపూర్ణ శిఖరాలకు 22,997 అడుగుల ఎత్తున ఉన్న 'కాంగ్‌గురు'ను అధిరోహించటానికి ఏడుగురు సభ్యుల బృందాన్ని పంపుతుంది.

ఈ బృందానికి 55 సంవత్సరాల వితంతువు శ్రీమతి టోకికో సాకాకుర నాయకురాలు. ఇది తొలి ఆఫ్రో ఆసియా మహిళా పర్వతారోహక బృందం

నెహ్రూతర్వాత కామరాజే నవభారత నిర్మాత

జన్మదినోత్సవ సభలో కాంగ్రెసు అధ్యక్షునికి పలువురి అభినందనలు

మద్రాస్, జూలై 16:

శ్రీ కామరాజును నెహ్రూ తదనంతరము జాతి నిర్మాతగా, ప్రజాస్వామ్య సంస్థాపకులుగా నేడు అనేకమంది అభినందించారు.

కేంద్రమంత్రులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ నీలం సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలంతోసహా అనేకమంది కాంగ్రెసు వాదులు పెద్దబహిరంగసభలో శ్రీ కామరాజును అభినందించారు.

శ్రీ కామరాజు అభినందనలకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ కలిగించిన సోషలిస్టు సమాజ స్థాపనకు చిల్లరవిభేదాలను నిర్మరించి కృతనిశ్చయంతో కృషిచేయాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులు ప్రాచ్యలోని పాలిటెక్నిక్ మైదానములో జరిగిన బహిరంగసభకు ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం అధ్యక్షత వహించారు.

ఈ సందర్భములో మాట్లాడుతూ దేశంలో సోషలిస్టు వ్యవస్థ ఏర్పడటంలో శ్రీ కామరాజు, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారల నాయకత్వమును బలపరచాలని వారిహస్తాలు ప్రజాస్వామ్య సోషలిస్టు వ్యవస్థ ఏర్పడగలదని ఆశిస్తున్నట్లు కేంద్ర ఉక్కుగనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయడానికి "పదవికంటే పార్టి ప్రధానం" అని ప్రతిపాదించిన శ్రీ కామరాజు శ్రీ నెహ్రూ మరణించిన తరువాత "పదవికంటే దేశం ప్రధానం" అని చెప్పి ఏకగ్రీవముగా మారిన ప్రధానమంత్రి ఎన్నికను సాధించారని అన్నారు.

అధ్యక్షోపన్యాసములో ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఇలా అన్నారు: "శ్రీ కామరాజు సామాన్య ప్రజానీకము మనిషి. అందువల్లనే వారి జన్మదినోత్సవము పురస్కరించుకొని 'ప్రజాస్వామ్య సోషలిజం'పై గోష్ఠి ఏర్పాటు చేయబడింది. సామాన్య కార్యకర్తగా ప్రారంభమై పార్టిలో అత్యున్నతపదవికి వెళ్ళారు. దేశంలో సోషలిస్టు సమాజస్థాపనకు దీక్షపూనారు. ఆయన రాజకీయ పరిజ్ఞానము అతులిత అద్భుతమైనది. కేవలం ధర్మసన్నాలు చెప్పేవ్యక్తిగాదు వారు. కాంగ్రెసు ఒక్కటే దేశంలో సోషలిస్టు సమాజము స్థాపించగలదని చెప్పి ప్రతిపక్షములోని సోషలిస్టులకు విజ్ఞప్తి చేసినప్పుడు వారు ఆయనమాటను అపహాస్యించారు. ప్రజలనుపన్నును గ్రహించేశక్తి ఆయనకు అద్భుతంగావుంది" అన్నారు.

కేంద్ర ఉక్కు గనులమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కొంతసేపు తమిళములోను, కొంతసేపు తెలుగులోను మాట్లాడుతూ దేశం భవిష్యత్ శ్రీకామరాజు చేతుల్లో వుందన్నారు. శ్రీ కామరాజు బాగుంటే దేశం బాగుంటుందనీ భావితరాలవారు సౌభాగ్యవంతముగా వుండగలరని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా చెప్పారు: "శ్రీ కామరాజును కలుసుకున్నప్పుడు తప్ప ఇటీవల కొన్ని సంవత్సరాలుగా తమిళములో మాట్లాడే అవకాశము లేకుండావుంది. నీలు చిక్కినప్పుడల్లా మద్రాస్ వస్తూవుంటాను. వారు ఇవాళ ఇక్కడ వనివీసీలేదు. కామరాజు జన్మదినోత్సవము ఆహ్వానమునకు రావాలనుకున్నాను. అనుకున్నట్లుగానే ముఖ్యమంత్రినుండి ఆహ్వానం రానేవచ్చింది. మన దేశము శ్రీ జవహర్‌లాల్ నెహ్రూవలన ముభంగావుంది. నెహ్రూ స్వర్గస్థులైన తరువాత నాయకత్వము విషయంలో తగాదాలు పడతారు చూడ్డాడని అనేకమందినే వున్నారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సరియైన సమయంలో శ్రీ కామరాజును కాంగ్రెసు అధ్యక్షులుగా ఎంచారు. ఆ పదవికి ఆయనచేత వప్పించడము చాలా కష్టమైంది. శ్రీ వెంకటేశ్వరస్వామివారి ప్రేరణ దా వుంది. తిరుపతిలో ఈ విషయం వచ్చినప్పుడు శ్రీలాల్ బహదూర్ శాస్త్రి అంగీకరించకపోతే చూడ్డాం అన్నారు. పి. సి. సి. అధ్యక్షుడుగా 'పార్కులాం' అంటె సరిపోతుంది. అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడుగా 'అది ముడియాదు'.

నాయకుని ఎన్నికవిషయంలో తగాదా ఏమీ లేదు. అంతా సాఫీగా జరిపోయింది, ఇదిపెద్ద దేశము, పేదదేశము. చదువు తక్కువగావున్న దేశము. అటువంటి దేశానికి ప్రధానమంత్రిని ఎన్నికచేయడము సామాన్య విషయముగాదు ఇది జిల్లాబోర్డు అధ్యక్షపదవికంటేది గాదు. ప్రధానమంత్రి పదవికి ఎన్నిక దేశానికి క్షేమమని భావించాము. క్లిష్టసమస్యలను పరిష్కరించుటకు 'అపేక్షణీ' వ్యక్తి వుండాలి. శ్రీ కామరాజుకు ఎల్లాంటి అపేక్షలేదు.

దేశములో ప్రజాస్వామ్య వ్యవస్థ స్థాపనకు శ్రీ నెహ్రూ పునాదివేశారు. దానిమీద భవనము నిర్మించవలసిన బాధ్యత మనపైన వుంది. సోషలిజం రావాలంటే ఉత్పత్తి పెరగాలి. ఈ నాడు ఆహారం కొరత, వస్త్రాల కొరత, అనేకము కొరతలు వున్నాయి. ఈలికే కూర్చుంటే తిండివస్తుందా? ప్రాజెక్టులు నిర్మించుకోవాలి. నాగార్జున సాగర్‌లాంటి ప్రాజెక్టులవల్ల ఆహారోత్పత్తి అధికము అవుతుంది, ప్రాజెక్టులు ఏ రాష్ట్రంలో వున్నా దేశం అంతకూ ఉపయోగపడతాయి. ఇప్పుడు మంచిపని జరుగుతోంది.

శ్రీ కామరాజు సామాన్య జనంలోంచి వచ్చారు. వారికి ప్రజల కష్టాలు తెలుసు. వారిని పరిష్కరించే మార్గముకూడా వారికి తెలుసును. ఆయనను నేను ఆదర్శముగా పెట్టుకున్నాను. మంత్రివర్గములో నేరకుండా పి. సి. సి. అధ్యక్షులుగా వున్నారు ఆయన. నేనుకూడా మంత్రిత్వమునకు రాజీనామా ఇచ్చి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు అయ్యాను. తరువాత ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. నేనుకూడా ముఖ్యమంత్రి అయ్యాను. ఆంధ్ర రాష్ట్రము ఏర్పడినా మద్రాస్, ఆంధ్రులకు తగాదాలు ఏమీ లేవు. ఐకమత్యముతో వ్యవహరిస్తున్నాయి. సమస్య ఒక పరిష్కారం తగాదావచ్చింది. కాని శ్రీ కామరాజు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక్కక్షణంలో తేలిపోయింది. ఇచ్చి పుచ్చుకునే ధోరణితో వ్యవహరించాలి. "మంచిపని చేయడంలో, ప్రజాసేవలో పేదవానికి సేవచేయడంలో ఆంధ్ర. మద్రాస్‌లో పోటీపడాలి." అదే శ్రీ కామరాజు హితవు. ఆయన ప్రజాసేవను చూచినప్పుడు మాకే దిగ్భ్రాంతి అవుతుంది. మంచిగా చెబుతూవుంటే వింటారు అయన. లేదోటే చప్పరుంటారు. భగవంతుడు ఆయనకు అలా తెలివితేటలు ఇచ్చాడు.

సోషలిజం అంటే పేదవానికి అవకాశము కల్పించడము. శ్రీ కామరాజు, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నాయకత్వాన భారతదేశ జయప్రదము కాగలదని నా విశ్వాసము. వారికి దీర్ఘ ఆయురారోగ్యములు ఇవ్వాలని మనమంతా భగవంతుని ప్రార్థించుదాము.

శ్రీ కామరాజు ఒక రాష్ట్రానికి చెందినవారు కాదు. ఒక్క మద్రాసుకు చెందినవారు కాదు. దేశంలో ఎక్కడకు వెళ్లినా 'మా కామరాజు మా కామరాజు' అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ వారికి ఎప్పుడు వచ్చినా అఖండ స్వాగతము ఇచ్చింది. ఆయన యావత్ దేశానికి నాయకుడు.

శ్రీ కామరాజు బాగుంటే దేశము బాగుంటుంది. దేశంలో శీఘ్రంగా సోషలిస్టు వ్యవస్థ ఏర్పడేలవకాశము ఆయనచేతుల్లో వుంది. ప్రజాస్వామ్య సోషలిజం ఏర్పడి భావితరాలవారు సుఖంగా వుండాలంటే, శ్రీ కామరాజు, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నాయకత్వము బలపడాలి. ప్రజలు వారిని బలపరచాలి. వారి హయాంలో ప్రజాస్వామ్య సోషలిజం ఏర్పడగలదని నా విశ్వాసము."

కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇలా అన్నారు: "నెహ్రూ తరువాత ఎవరు అనే పెద్దసమస్యను శ్రీ కామరాజు సులభంగా పరిష్కరించారు, పదవి కంటే దేశాన్ని ప్రధానముగా ఎంచవలసిందిగా కాంగ్రెసువారిని కోరారు. నెహ్రూయుగము సాఫీగా సాగేట్లు చేశారు. తన అనంతరం నాయకుని ప్రజలే నిర్ణయించు కుంటారని శ్రీ నెహ్రూ చెప్పినమాట యదార్థమైంది.

శ్రీ కామరాజు ముఖ్యమంత్రిగా వుండగా నవ్రిన అడ్మాయిస్ట్రేటివ్ శ్రీ నెహ్రూకు వ్రాసిన ఒకలేఖలో శ్రీ కామరాజును పరిపాలనా దక్షుడుగా పేర్కొన్నారు. శ్రీ కామరాజు ప్రజానాయకుడు. ప్రజల అవసరాలను తీర్చుటకు ఉద్దేశించిన ప్రజాస్వామ్య సోషలిజం స్థాపనకు అయనకంటే తగినవారు మరొకరు లేరు."

అభినందనకు కృతజ్ఞత తెలుపుతూ శ్రీ కామరాజు ఇలా చెప్పారు. "నెహ్రూ మరణానంతరము ప్రజలబాధ్యత ఎక్కువ అయింది. కొత్త బాధ్యతలను, విధులను స్వీకరించుటకు ప్రజలు ముందుకువస్తేతప్ప శ్రీ నెహ్రూ ఆశించిన ప్రజాస్వామ్య సోషలిస్టు వ్యవస్థ ఏర్పడదు. శ్రీ నెహ్రూ, బ్రతికివున్నంతకాలము భారము అంతా పైనవేసుకున్నారు. కులమత, ప్రాంతీయ, భాషలకు సంబంధించిన సమస్యలువచ్చినప్పుడు ఆయన పరిష్కరించేవారు. ఇప్పుడు శ్రీ నెహ్రూలేరు. ఏఒక వ్యక్తి ఆభారమునహింపలేడు. ఆభారమును, బాధ్యతలను ప్రజలంతా పంచుకోవాలి. ఈ విషయాన్ని గ్రహించివ్యవహరిస్తే శ్రీ నెహ్రూ ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి.

మూలన సమాజమును నిర్మించునప్పుడు అచేట చిక్కులువస్తూవుంటాయి. ధనవంతులు, ఇంతవరకు సుముఖంగావుంటున్నవారు అవ అధికారప్రాబల్యాన్ని నిలబెట్టుకొనుటకు తాపత్రయం పడతారు. మార్పులను వ్యతిరేకిస్తారు. ఆటంకాలు కల్పిస్తారు. చిన్న చిన్న విభేదాలను గొరంతలు కొండంతలుచేసి, ప్రయోజనము పొందాని యత్నిస్తారు. అందువలన ప్రజలు చిల్లరవిభేదాలను నిమ్మరించాలి. సమైక్యంగా కృషిచేస్తే తప్ప లక్షిలాది పేదప్రజలకు తిండి, బట్ట, వసతి సౌకర్యాలను కల్పించలేము."

సద్భావము వెలిబుచ్చిన వక్తలకు, అఖండ స్వాగతము ఇచ్చిన మద్రాస్ పౌరులకుకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకృతజ్ఞతాపూర్వకఅభివందనలు తెలియజేశారు.

పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ శ్రీ కామరాజుకు శ్రీ కె. అరుణాచలం రచించిన "భువనేశ్వర్‌కాంగ్రెస్" అనే పుస్తకాన్ని అందజేశారు.

ప్రజోపయోగకరమైన కార్యాలకు వినియోగించే నిమిత్తము శ్రీ వై. ఎ. ప్రసాద్ (నల్లపల్లి) శ్రీ కామరాజ్‌కు రు 10,001 లు సమర్పించినట్లు కూడా శ్రీ వెంకట్రామన్ ప్రకటించారు.

ప్రారంభంలో శ్రీ రామదాసు స్వాగతము చెప్పారు. శ్రీ సుబ్. జి. వినాయకమూర్తి వందన సమర్పణ చేశారు.

రాజాజీ అభినందన

మద్రాస్, జూలై 14: స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి స్వయంగా తమిళనాడు కాంగ్రెసు కార్యాలయానికి వెళ్లి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజును అభినందించారు. సత్యమూర్తి భవన్‌లోశ్రీ కామరాజు వేదికపై రాగానే రాజాజీఆయనను ఆశీర్వదించి పుష్పమాల అందజేశారు. కాంగ్రెసు అధ్యక్షులు వారికి ఎంతో కృతజ్ఞత తెలియజేశారు.

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, హోం మంత్రి శ్రీ నందా, అనేక ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలు, సంస్థలు శుభాకాంక్షలు తెలియజేస్తూ సందేశాలు పంపారు. తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు వెండి పళ్లెములో వుంచి పుష్పమాలను సమర్పించారు.

రు. 25 లక్షలు ఖర్చుకాగల మూడు చిన్ననీటి పారుదల ప్రాజెక్టులు

రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రిచే ఇటీవల తెలంగాణాలో శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 15: పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 1964 ఏప్రిల్ మాసంలో ఈ దిగువ చిన్ననీటి పారుదల పథకాలకు శంకుస్థాపన జరిపారు: (1) పలవాగు ప్రాజెక్టు (2) కట్టలేరు ఆనకట్ట (మదిర తాలూకా). (3) బేతంపూడి ప్రాజెక్టు (వెల్లందు తాలూకా, ఖమ్మంజిల్లా).

ప్రాజెక్టులకయ్యే ఖర్చుల వివరాలు, లగే ప్రయోజనాలు దిగువవిధంగా ఉంటాయి.

పలవాగు ప్రాజెక్టు: 830 ఎకరాల భూమికి నీటిపారుదల వసతులు కల్పించడానికి ఈ పథకం రూపొందించబడింది. దీని అనుమతుకు రు 4 లక్షల 22 వేలు ఖర్చుకాగలదని అంచనా. ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల అహారోత్పత్తి సుమారు 675 టన్నులు పెరుగుతుంది

కట్టలేరు ఆనకట్ట: ఈ పథకం 3100 ఎకరాల భూమికి నీటి పారుదల సదుపాయాలు కలుగజేస్తుంది. దీని అనుమతుకు రు 8 లక్షల 75 వేలు ఖర్చుకాగలదని అంచనా. ఈ ప్రాజెక్టువల్ల అదనంగా సుమారు 2500 టన్నులవరి పండుతుంది.

బేతంపూడి ప్రాజెక్టు: ఈ పథకానికి రు 11 లక్షల 6 వేలు ఖర్చుకాగలదని అంచనా. దీనివల్ల 1950 ఎకరాలకు నీటిపారుదల వసతులు లభిస్తాయి. నిజానికి ఈ పథకం ఇదివరకే పూర్తి అయిన పుడ్డిరాల ఆనకట్ట పథకానికి జముబ ధంగా తలపెట్టినదే.

ఈ పథకం తెలంగాణా ప్రాంతంలోని ఖమ్మంజిల్లాలో నెనుబడిన ప్రాంతంలో మేలు అవుతుంది. దీని నిర్మాణంవల్ల ఆ ప్రాంత ప్రజల జీవన పరిస్థితులు బాగుపడతాయి.

1963 జూలై 1964 ఏప్రిల్ మధ్య కాలంలో, రు 3 కోట్ల 16 లక్షల 83 వేలు ఖర్చు కాగల 95 చిన్న నీటిపారుదల పథకాలు ఆంధ్ర ప్రాంతంలోనూ, రు 2 కోట్ల 47 లక్షల 43 వేలు ఖర్చు కాగల 34 చిన్న నీటి పారుదల పథకాలు తెలంగాణా ప్రాంతంలోనూ మంజూరు చేయబడ్డాయి.

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చిన్న నీటి పారుదల కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. కేటాయించబడిన నిధులను పూర్తిగా వినియోగించుకుని, కార్యక్రమాన్ని శీఘ్రంగా అమలు జరిపేందుకు శాయశక్తులా కృషి జరుగుతోంది. 1963–64 లో పబ్లిక్‌వర్క్స్ శాఖ పద్దులక్రింద చిన్న నీటిపారుదల పథకాలకు రు 4 కోట్లు కేటాయించబడింది. ఈ మొత్తం పూర్తిగా ఖర్చు అయింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రయోజనం కలిగే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించటం జరిగింది.

భద్రాద్రి ఆలయ పునరుద్ధరణ సమస్య

ప్రభుత్వంచే తగుచర్య: ముఖ్యమంత్రి లేఖ

హైదరాబాదు, జూలై 15: భద్రాద్రి దేవాలయం పునరుద్ధరణ విషయంలో ప్రభుత్వం తగుచర్య తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ తెన్నేటి విశ్వనాథానికి ఒకలేఖ వ్రాశారు.

వండితుల సమావేశంగూడా 14 న అనుకున్నట్లు జరిగేట్లు లేదనీ, ఉద్ధరణ సంఘ అధ్యక్షుల సహాయ నిరాకరణ వైఖరివల్ల, ఉద్ధరణ సంఘంస్థానే ఒక ఇంజనీరును పునర్నిర్మాణము కుపనీ, రెండ్రరును అజ్మాయిషీకి పెట్టవలసిందిగా శ్రీ విశ్వనాథం ప్రభుత్వానికి ఒక లేఖలో కోరారు

దానిపై ముఖ్యమంత్రి ఈలేఖ వ్రాశారు. ముఖ్యమంత్రిని ఉద్ధరణ సంఘం అధ్యక్షులు ఈనేల గుంటూరులో కలుసుకుంటామని కబురు పంపించినట్లు తెలుస్తోంది.

సురక్షితమైన పెట్టుబడి ద్వారా సొమ్ము వృద్ధిచేసుకొనే కొత్త విధానం

నానాటికీ పెరుగుతూన్న మనదేశపు పారిశ్రామిక సౌభాగ్యములో పాలు పంచుకొనడానికి యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాయొక్క యూనిట్లలో పెట్టుబడి పెట్టండి. దేశవ్యాప్తముగా ఇప్పుడు ఈ యూనిట్లను అమ్ముతూన్నారు.

నానాటికీ పెరుగుతూన్న పారిశ్రామిక రంగముద్వారా కలిగిన దేశ సౌభాగ్యములో పాలుపంచుకొనే అవకాశం చిన్న, పెద్ద తరహా పెట్టుబడిదారులకు యూనిట్ పథకంద్వారా లభిస్తుంది. అదే సమయంలో - డివిడెండ్లు, మూలధనపు పెరుగుదలద్వారా - ప్రమాదము తక్కువ సంభవించే అవకాశముతో మీ పెట్టుబడికి తగిన ఆదాయం లభిస్తుంది.

పార్లమెంటు చట్టముద్వారా స్థాపించిన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా దేశ ప్రజలు పొదుపుచేసిన సొమ్మును ఒకచోట చేర్చి, వివిధ రకముల సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టుతుంది; పెట్టుబడికి సంభవించగల ప్రమాదాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించడమే ఈవిధమైన పెట్టుబడిలక్ష్యం. సంతులితమైన, విస్తృతమైన ఈ పెట్టుబడి విధానముద్వారా పెట్టుబడులపైన సాలీనా నూటికి ఆరువంతులకు పైగా రాబడి వుండగలదని ఆశించబడుతూంది. వివిధ వ్యాపార రంగములలో ఆరితేరిన నిపుణులు ఈ పెట్టుబడి విధానాన్ని నిర్ణయించుతారు.

ప్రజలు పొదుపుచేసిన సొమ్మును ఒకచోట చేర్చడానికి ట్రస్టువారు యూనిట్లను అమ్ముతారు. ఈ యూనిట్లను మీరు కొన్నప్పుడు ట్రస్టువారు పెట్టే పెట్టుబడిలోకూడా పరోక్షముగా మీకు భాగమున్నదన్నమాట. పది యూనిట్లను కొన్న యూనిట్ హోల్డరుకూడా గిల్ట్ - ఎడ్జ్డ్ సెక్యూరిటీలు, ఇండస్ట్రియల్ డిబెంచర్లు, ప్రిఫరెన్సు. షేర్లు మరియు ఈక్విటీస్ వున్నటువంటి మొత్తం పెట్టుబడిలో పాల్గొంటూన్నాడన్నమాట. యూనిట్లను ఎప్పుడుకొన్నప్పటికీ, ఆదాయపు పంపకములో అన్ని యూనిట్లకీ సమానమైన హక్కు వుంటుంది.

మీరు యూనిట్లలో పెట్టుబడి పెట్టినదానిని ఎప్పుడైనా నొమ్ముగా మార్చుకొనవచ్చును; ఎందుచేతనంటే యూనిట్ ట్రస్టుచే ప్రకటింపబడిన ధరలకు యూనిట్లను అమ్మడానికిగాని, కొనడానికిగాని ట్రస్టు ఎప్పుడూ సిద్ధముగా వుంటుంది. ఈ యూనిట్లపై మీరు అప్పు తీసుకొనవచ్చును కూడా.

ట్రస్టుయొక్క సాలుసరి ఎకౌంట్లు 1965 జూన్ 30 వ తేదీనాడు, ఆ తరువాత ప్రతి సంవత్సరానికీ ముగించబడతాయి. ఈ విధముగా లెక్కలు సరిచూసిన కాలానికి ట్రస్టుకు వచ్చిన ఆదాయముపైన డివిడెండు ప్రకటింపబడుతుంది. మొత్తం ఆదాయములో నూటికి 5 వంతులకు మించి మేనేజిమెంటు ఖర్చులు వుండరాదని, మొత్తం ఆదాయములో ఖర్చులు పోగా మిగిలిన సొమ్ములో కనీసం నూటికి 90 వంతుల సొమ్మును యూనిట్ హోల్డర్లకు పంచి పెట్టాలనీ చట్టములో పేర్కొనబడింది.

ట్రస్టు సంపాదించిన డివిడెండ్లపై పన్ను వుండదు; యూనిట్ ట్రస్ట్‌చే యూనిట్ హోల్డర్లయిన వ్యక్తులకు పంచిపెట్టే ఆదాయముపైన రూ. 1000 వరకూ ఆదాయపు పన్ను వుండదు.

యూనిట్ పథకములో అనేక లాభాలు చేరివున్నాయి కనుక మీరు పెట్టుబడి పెట్టే సొమ్ము వృద్ధిచెందడానికి ఇది ఒక అపూర్వ అవకాశమన్నమాట: ● ఈ పథకంవలన మీకు నిశ్చితమైన ఆదాయం ● మీ మూలధనము పెరగడానికి వాగ్దానం ● మీ సొమ్మును వివిధ రంగాలలో పెట్టుబడి పెట్టడంవలన మీ పెట్టుబడి సురక్షితముగా వుంటుంది ● వ్యక్తిగతముగా యూనిట్ హోల్డర్లకు పన్ను మినహాయింపులు లభిస్తాయి.

యూనిట్లను ఇప్పుడు అమ్ముతూ వున్నారు

ప్రతి యూనిట్ యొక్క అసలు ధర 10 రూపాయలు. మీరు పది లేక ఒక అంతెను పదిచేత గుణించగా వచ్చే సంఖ్య మేరకు యూనిట్లను కొనవచ్చును. ఈ యూనిట్లలో పెట్టుబడి పెట్టే మొత్తానికి గరిష్ఠపరిమితి లేదు.

యూనిట్ ట్రస్టువారు తమ యూనిట్ల తొలి అమ్మకాన్ని అసలు ధరకు (అనగా యూనిట్ ఒక్కింటికి పది రూపాయలకు) 1964 జూలై 31 వ తేదీ వరకూ అమ్ముతారు. అటుతరువాత ట్రస్టువారు తమ పెట్టుబడుల ప్రస్తుత విలువ ననుసరించి ప్రతి దినమూ యూనిట్ ఒక్కింటికి నిర్ణయించే ధర ప్రకారం యూనిట్లు అమ్మబడతాయి.

1964 నవంబరు 1 వ తేదీనుండి ట్రస్టువారిచే ఆయా రోజులలో ప్రకటించిన ధర ననుసరించి ట్రస్టువారికి యూనిట్లను తిరిగి అమ్మివేయ వచ్చును. 1965 జూన్ 30 వ తేదీ తరువాత యూనిట్లను మూడవ పార్టీకి ట్రాన్స్‌ఫరు చేయవచ్చును. అప్పుగా సొమ్ము తీసుకొనుటకై యూనిట్ హోల్డరు ఎప్పుడైనా యూనిట్లను ఒక బ్యాంకునకు ట్రాన్స్‌ఫరు చేయవచ్చును.

ఈ క్రింద నీయబడిన బ్యాంకుల ఏ బ్రాంచిలోనైనా వ్యక్తులు యూనిట్లను కొనుక్కోవచ్చును. తాము అమ్మిన యూనిట్లకు సొమ్ము ముట్టినట్లు బ్యాంకులు ఎక్నాలెడ్జిమెంటు ఇస్తాయి. ఆ తరువాత మీకు యూనిట్ సర్టిఫికెట్లు పంపించబడతాయి:

అలహాబాద్ బ్యాంకి, ఆంధ్రా బ్యాంకి, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ బీహార్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, బ్యాంక్ ఆఫ్ రాజస్థాన్, బ్రిటిష్ బ్యాంక్ ఆఫ్ మిడిల్ ఈస్ట్, కెనారా బ్యాంకి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఛార్టర్డ్ బ్యాంకి, దేవ్‌కరన్ నాన్జీ బ్యాంకింగ్ కంపెనీ, ఫస్ట్ నేషనల్ సిటీ బ్యాంక్, హిందుస్థాన్ మెర్కెంటైల్ బ్యాంకి, హాంగ్‌కాంగ్ అండ్ షాంగ్‌హై బ్యాంక్, ఇండియన్ బ్యాంకి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకి, కృష్ణరామ్ బలదేవ్ బ్యాంకి, లక్ష్మీ కమర్షియల్ బ్యాంకి, మెర్కెంటైల్ బ్యాంకి, నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకి, నెదర్లాండ్స్ ట్రేడింగ్ సొసైటీ, న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, పంజాబ్ నేషనల్ బ్యాంకి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికానీర్ అండ్ జయపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పటియాలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర, స్టేట్ బ్యాంక్ తిరువాన్కూర్, సిండికేట్ బ్యాంక్, తంజావూర్ పెర్మనెంట్ బ్యాంకి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యునైటెడ్ కమర్షియల్ బ్యాంకి.

మీకు కావాలంటే అహ్మదాబాద్, బెంగుళూరు, బొంబాయ్, కలకత్తా, ఢిల్లీ, హైదరాబాద్, ఇండోర్, మద్రాస్ నగరాలలోని స్టాక్ ఎక్స్ఛేంజీల రిజిస్టర్డ్ బ్రోకర్లను కలుసుకొని యూనిట్లను కొనుటకు వారిని సంప్రతించవచ్చును.

మైనరు తరఫున యూనిట్లను కొనడానికి దరఖాస్తు సహజమైన సంరక్షకులు అవగా, తల్లి లేక తండ్రిద్వారా మాత్రమే గాని, లేక కోర్టు గార్డియను ద్వారానో పెట్టవచ్చును. విడివిడిగా వ్యక్తులు పెట్టే దరఖాస్తు ఫారములే వీరికికూడా పనికి వస్తాయి. దరఖాస్తు ఫారమును పూర్తి చేసిన తరువాత దానిలో పేర్కొనబడిన సొమ్ముతోను, ఇతర డాక్యుమెంట్లతోను దానిని దయతో యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాకు పంపించండి.

కంపెనీలు పెట్టే దరఖాస్తులను వాటిలో పేర్కొనబడిన అవసరమైన డాక్యుమెంటులతోను, సొమ్ముతోను నేరుగా యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాకు పంపించాలి.

ఈ విషయములో మీకు ఏమైన చిక్కు కలిగితే యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వారిని నేరుగా కలుసుకోండి: లేక వారికి వ్రాయండి.

యూనిట్ పథకం, 1964 పుస్తకాల కాపీలు బొంబాయ్-1, కలకత్తా-16, న్యూఢిల్లీ-1, మద్రాస్-2, బెంగుళూరు-9, సికిందరాబాద్-3 లలో వుండే ఇండియా బుక్ హౌస్‌లోను, ముఖ్యమైన పుస్తక విక్రేతలవద్దనూ లభిస్తాయి.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

అమర్ బిల్డింగ్, ఫిరోజ్‌షా మెహతా రోడ్, బొంబాయి-1

DA 64/171

గంటల పంచాంగము

శ్రీ క్రోధి సం॥ ఆషాఢ శుద్ధ అష్టమి 1964 సం॥ జూలై 17 శుక్రవారం
శు॥ అష్టమి ఉ॥ 5-56॥ స్వాతి (పూర్తి.) వర్జ్యం ప॥ 11-15 ల 1-0 కు.
శు॥ నవమి జూలై 18 శనివారం
శ॥ నవమి ఉ॥ 7-41 స్వాతి ఉ॥ 7 27॥ వర్జ్యం ప॥ 1-42 ల 3-30 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునొగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(సుభాషితము)

శ్రీ క్రోధి సం॥ ఆషాఢ శు॥ అష్టమి
శుక్రవారం

పాక్ - భారత ప్రసక్తి

వారం రోజుల పాటు లండన్‌లో జరిగిన కామన్వెల్త్ ప్రధానమంత్రుల సమావేశం సమాప్తమైంది. కాని సమావేశానంతరం వెలువడిన అధికార ప్రకటనలో తతిమ్మా అంశాలతో పాటు భారత పాకిస్థాన్ తగాదాల ప్రసక్తి కూడా ఉండటం చూస్తే, భారతదేశానికి, కామన్వెల్త్ శ్రేయస్సు కోరేవారందరికీ కొంత ఆశ్చర్యం కలిగించక మానదు.

కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం ప్రధానంగా దక్షిణ రొడీషియా భవిష్యత్తు, దక్షిణాఫ్రికాలో జాతి విద్వేషం, మలేసియా మొదలైన సమస్యలు చర్చించడానికే ఏర్పాటైంది. ఈ సమావేశాలలో పాల్గొన్న 18 దేశాల లోనూ ఏడు దేశాలు ఆఫ్రికాఖండానికి చెందినవే అవడంచేత, దక్షిణ రొడీషియా, దక్షిణాఫ్రికా జాతి విద్వేష సమస్యలపై చర్చ కేంద్రీకృతమవడం, అలాగే అగ్నేయాసియాలో శాంతి నెలకొల్పే దృష్ట్యా మలేసియా సమస్య ముఖ్యం కావడం సహజం. అంతేకాని అటు శాంతి నెలకొల్పడానికి, ఇటు కామన్వెల్త్‌లోని తతిమ్మా రాజ్యాలకుగాని ఏ విధంగానూ సంబంధంలేని, భారతపాకిస్థాన్ తగాదాల ప్రసక్తి ఈ సమావేశంలో ఎందుకు రావాలో, కామన్వెల్త్ ప్రధానులు తమ అభిప్రాయాన్ని లేదా ఆకాంక్షను అధికార ప్రకటనలో ఎందుకు వ్యక్తం చేయవలసి వచ్చిందో అర్థంకాదు.

కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం జరిగినప్పుడల్లా, భారత దేశంతో తన మన్న వివాదాలను, ముఖ్యంగా కాశ్మీర్ సమస్యను, కావాలని పాకిస్థాన్ ప్రస్తావించడం పరిపాటిగా వస్తోంది. ఈ సారికూడా పాకిస్థాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ తన ప్రసంగంలో ఈ వివాదాన్ని ఉదహరించారు. ఆయన అభిప్రాయాలేమిటో ఆయన చెప్పారు; అలాగే భారత ప్రధాని తరఫున వెళ్ళిన శ్రీ టి. టి. కృష్ణమాచారి పాకిస్థాన్‌తో తన వివాదాలపట్ల కాశ్మీర్ సమస్యపట్ల భారత వైఖరి ఏమిటో వివరించారు. ఈ వివాదాల పరిష్కారానికి ఇంతవరకూ జరిగిన ప్రయత్నాలేమిటో విశదంచేసి, అన్నింటిని శాంతం తెల్పుకోగా, [illegible] ఇచ్చారు. భారతి [illegible] వివాదాలను ఉభయదేశాల ప్రతినిధులు ప్రస్తావించకుండా నిరోధించడం తమకు తరం కాదని అనుకుంటే ఉభయులు చెప్పినది విని, కామన్వెల్త్ ప్రధానులు ఈ వ్యవహారం తమకు పట్టనట్లుగా ఊరుకొని ఉండాల్సింది; ఇప్పటివరకూ కామన్వెల్త్ ప్రధానులు సమావేశాలలో అలాగే జరుగుతుండేది. కాని ఈ సారి అందుకు భిన్నంగా జరిగింది. తన ప్రసంగంలో ఉదహరించడంతో ఊరుకోక ఎలాగైనా 'కాశ్మీర్'ను చర్చనీయాంశం చేయాలని, పేరు పెట్టి 'కాశ్మీర్' వివాదాన్ని అధికార ప్రకటనలో చేర్పించాలని అయూబ్ ఖాన్ ప్రయత్నించారు; తానే ఒక మునాయిదా తయారుచేసి ఆమోదింపచేయాలనికూడ సాహసించారు. మొన్న అధికారుల సమావేశంలోనూ, నిన్న సర్వప్రధానుల సభలోనూ జరిగిన తతంగాన్ని బట్టి ఇది తెలుసుకోవచ్చు. కామన్వెల్త్ ప్రధానులలో కొందరికి భారత పాకిస్థాన్ తగాదాల పట్ల అనాసక్తిగల సమస్య ఉన్నట్లు ఎవరికీ తోచదు. అందువల్ల, కామన్వెల్త్ ప్రధానులు

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణివద్ద పాక్ కాల్పులు

సరిహద్దు గ్రామస్థుల ధైర్యస్థైర్యాలు

జమ్మూ, జూలై 15: పాకిస్తానీ సైనికులు అడపా దడపా భారీగా కాల్పులు జరుపుతూవున్నా జమ్మూ సరిహద్దు సమీప గ్రామాల ప్రజల ధైర్యస్థైర్యాలు అకుంఠితంగా వున్నవనీ, సరిహద్దును సంరక్షిస్తున్న సైనికులలో, పోలీసులలో వారు అచంచల సైన విశ్వాసం కలిగి వున్నారనీ స్వయంగా చూసివచ్చిన పత్రికా విలేఖరులు తెలుపుతున్నారు.

ఈ విలేఖరులు ఆదివారంనాడు చాంబ్ ప్రాంతంలోని అచేక గ్రామాలకువెళ్ళి చూసి వచ్చారు. వీటిలో మోయిల్ అనే గ్రామం అన్నిటికంటే ఎక్కువగా పాకిస్తానీల కాల్పులకు గురి అయింది. అయినా అక్కడి ప్రజలు ఉత్సాహంగా నిత్యజీవితం గడుపుతున్నారు. దాదాపు యుద్ధవిరమణరేఖవరకూ పొలాలలో జొన్నా, బజ్రా, కందులూ వేరుశనగా మొదలైన పైరులు వేశారు.

ఆ గ్రామంలోని బస్తీ అనే నూరేండ్ల వృద్ధురాలిని పరిస్థితులు ఎట్లా ఉన్నాయని అడుగగా ఇట్లా అన్నది: ఈ కాల్పులను చాలా కాలంనుంచీ చూస్తున్నాను. ఈ గ్రామంలో ఎవరూ వాటిని ఖాతరుచేయటంలేదు. కాల్పులు జరిగేటప్పుడు ఏమి చేయాలో మాకు తెలుసు. వేలమీద బోర్లా పడుకొంటేసరి ఏమీ ప్రమాదం వుండదు.

ఆ సమీపంలోవున్న ఒక చౌకీలోని భారత సైనికులకేసి చూపిస్తూ, 'మా ప్రాణాలు కాపాడటానికి నా బిడ్డలు అక్కడవుండగా నాకేమి భయం?' అని కూడా ఆమె అన్నది.

ముగ్గురు పిల్లలను వెండబెట్టుకొని అప్పుడే పొలంనుంచి వస్తున్న ఒక 30 ఏండ్ల ఆమె కూడా విలేఖరులు ప్రశ్నించారు. 'మాకేమి మేము హాయిగా ఉన్నాము! అని ఆమె అన్నది.

రామ్‌లాల్ అనే యువకుడు పొలంనుంచి వస్తూ విలేఖరులను చూసి, అక్కడ ఎట్లా వుంటో చూశారా అని యుద్ధవిరమణరేఖ అవతలవున్న కొయిల్ గ్రామాన్ని చూపించాడు. మోయిల్ గ్రామం జనంలో సందడిగా వుంటే కొయిల్ గ్రామం నిర్మానుష్యంగావుంది. రెండింటికీ మధ్య దూరం అరమైలులోపు. అక్కడి పాలాలలో ఒకేఒక్కవ్యక్తి నాగలి దున్నుతున్నారు. అతడుకూడా పాకిస్తానీ సైనికుడే అయివుంటాడని, పొరుబు ఉన్నారనే భ్రమ కలిగించేందుకు అతడు ప్రయత్నిస్తూ వుండి వుంటాడనీ రామ్‌లాల్ అన్నాడు. సైనికులను వుంచేందుకుఆ గ్రామస్థుల్ని వెళ్లగొట్టివుంటారనికూడాఅతనన్నాడుఆదివారంనాడుమలేషియా యూనిఫారాలు వేసుకొన్న సాయుధ పాకిస్తానీలు ముగ్గురు ఒకటి మనప్రాంతంలోని దల్లా గ్రామంలోకి వస్తులను ఎత్తుకు పోవటానికి వచ్చింది. మన గస్తీదళం కాల్పులు జరపగా పాకిస్తానీ సైనికులు మధ్యదళం మరణించగా మిగతా సైనికులు పారిపోవటానికి తోడ్పడ్డారు. ఎవరికీ నష్టాలు కలగలేదు.

అడపాదడపా జరుగుతున్న ఇటువంటి సంఘటనలగురించి సమితి పరిశీలకులకు ఎప్పటికప్పుడు తెలుపుతూనే వున్నారు.

పాకిస్తానీ గూఢచారుల నిర్బంధం

పెంధార్ గ్రామంలో ప్రేబుడు సదార్థాలతో వెడుతున్నవారి నిర్దయనీ పాకిస్తానీ గూఢచారులనే అనుమానంపై అరెస్టుచేశాడు,

కాశ్మీర్ జాతీయ మహాసభ శాసనసభాపక్షం రేపూ ఎల్లుండి శ్రీనగర్‌లో సమావేశం అవుతున్నది. భారతజాతీయ కాంగ్రెసును కాశ్మీర్‌లో కూడా ఏర్పాటుచేయటం గురించి నిర్ణయం జరుగుతుందని తెలిసింది.

శ్రీలంక రేడియో వింతవైఖరి

శ్రీలంక రేడియో. కాశ్మీరును భారత్ అంతర్భాగంగా పేర్కొనే ఒక పాటను ప్రసారంచేయటం ఈ మధ్య అపివేసింది. ఇందుకు కారణం పాకిస్తాన్ ఆక్షేపణ తెలుపటమేనని తెలిసింది. ఆ పాట 'గోవా' అనే ఫిలింలోనిది.

ఒరిస్సామంత్రి రాజీనామా

భువనేశ్వర్, జూలై 15: ఒరిస్సారవాణా, పర్యాటకశాఖల మంత్రి శ్రీ హరిహర్‌సింగ్ తమ మంత్రిపదవికి రాజీనామా యిచ్చినట్లు నేడిక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

శ్రీ హరిహర్ సింగ్‌ను కలుసుకొని, రాజీనామా వార్త నిజమేనా అని అడుగగా ఆయన ఆ రార్తను ఖండించలేదు. "ముఖ్యమంత్రి శ్రీ బిజెడ్ పట్నాయక్ నిర్ణయించుకోండి. రాజీనామాకు రాజకీయ ప్రాధాన్యత ఏమీలేదు. అని శ్రీ సింగ్ అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ బిజెడ్ పట్నాయక్ నేటి ఉదయం రూర్కెలాకు బయలుదేరి వెళ్లారు.

(స్వ. వి.)

జెనీవాజూన్, జూలై 15: సోయిన భారతనాడు లక్షాంగ్‌లోని తమ వ్యవసాయ క్షేత్రంవద్ద సిన్హలుతుడుస్తూ అది ఆకస్మికంగా ప్రేలటంవల్ల రాజ్‌కిషోర్ మహారాజకుమార్ ఇంద్రజిత్ సింగ్ అక్కడికక్కడ మరణించారని ఆయన కుటుంబసభ్యులు నేడు ప్రకటించారు.

వియత్నాం సమస్య

అమెరికా వైఖరి: ఖుండీ వివరణ

వాషింగ్టన్, జూలై 14: దక్షిణ వియత్నాంలో యుద్ధపరిస్థితి నిమిత్తం ఏర్పడిన పరిస్థితిలో ఆ పరిస్థితిని ఎదుర్కొనటానికి అక్కడ యుద్ధ సైన్యాలను ఏర్పాటు చేయాలని అమెరికా ప్రభుత్వం ఆలోచించటంలేదని అమెరికా దూరప్రాచ్య వ్యవహారాల సహాయమంత్రి శ్రీ విలియం ఖుండీ తెలిపారు.

ప్రెంచి లేడియో-టెలివిజన్ వర్తమానాలతో జరిపిన గోష్ఠిలో ఆయన గట్టి చర్యలు తీసుకోవటం అవసరమైతే ఉత్తర వియత్నాంపైకూడా చర్య తీసుకునే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారని తెలియచేశారు. దక్షిణాంగీకు హానాయ్ సహాయం యివ్వకుండా చేయటానికి తీసుకోనబడిన చర్యనుగూర్చి తాము శ్రద్ధగా పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు.

దక్షిణ వియత్నాంలో అమెరికా ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమించలేదని, వెనక్కి ఇండోచైనా రాజ్యాలు, తటస్థంగా ఉండగోరుతున్న రాజ్యాలు, తటస్థంగా ఉండటం మంచిదని అయిన అన్నారు.

చైనాకు హెచ్చరిక

దక్షిణ వియత్నాం, లావోస్‌లో చైనా సహాయంతో జరుగుతున్న దూరప్రసరణ ముందుకు సాగకుండా అడ్డగించటానికి తాము గట్టిగా నిశ్చయించుకున్నట్లు అమెరికా పాకిస్తాన్, బ్రిటన్, ఫ్రాన్సు రాజ్యాలద్వారా ఇటీవల చైనాకు తెలియచేసిందని నిన్న కాపిటల్‌లో అభిజ్ఞవర్గాలద్వారా వెల్లడైంది.

అమెరికా దక్షిణ వియత్నాంకు జనరల్ మాక్స్‌వెల్ టేలర్‌ను రాయబారిగా నియమించినప్పుడు, ఆ ప్రాంతంలో అమెరికా నౌకలు తిరగటం ప్రారంభమైన సమయంలో అమెరికా ఈ సందేశాలను పంపింది తెలుస్తున్నది.

ఈ సందేశాన్ని చైనీయులకు యథాతథంగా అందజేయాలని అమెరికా ఈ మూడురాజ్యాల కార్యాలయాలను కోరినట్టు తెలుస్తున్నది.

పెకింగ్‌లో బ్రిటన్, ఫ్రాన్సు, పాకిస్తాన్ లకు దౌత్యప్రతినిధులున్నారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ జూలై 14-న రాజాజీహాల్లో శ్రీ కరుప్పయ్య రచించిన 'భక్తవత్సలం జీవితచరిత్ర'ను విడుదలచేశారు. రాష్ట్రపతి పుస్తకాన్ని పరిషత్ అధ్యక్షుడు శ్రీ మాణిక్యవేలుకు అందజేస్తున్నారు. చిత్రంలో మధ్యనవున్నవారు బుక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి. టి. రామనాథన్.

కమిషన్ ఏజంటుకూడా పన్ను చెల్లించాల్సిందే

అమ్మకంపన్ను చట్టసవరణపై వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14: ఆంధ్రప్రదేశ్ అమ్మకపు పన్ను చట్టం 11 సెక్షన్ సవరణ ప్రకారం కమీషన్ ఏజంటు కూడా పన్ను చెల్లించాల్సి వుంటుందని రెవెన్యూ మంత్రి శ్రీ నూకలరామచంద్రారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

వ్యవసాయదారులవద్దనుంచి అమ్మకపు పన్ను వసూలు గురించి శ్రీ గోవిందరావు ప్రతిపాదించిన తీర్మానంపై ప్రకటనచేస్తూమంత్రి ఇంకా ఇలా అన్నారు.

"ఏజంటు అమ్మినప్పుడు రైతుపై అమ్మకపుపన్ను వేయ వీలులేదు. కమీషన్ ఏజంటు ద్వారా అమ్మినప్పుడుకూడా రైతు చెల్లించడు. ఇమ్మంగ సర్కిల్‌లో ఏ రైతువద్దనుంచి ఈ పన్ను వసూలు చేయలేదు. అయితే ఏజంటు అమ్మే కమీషన్ ఏజంటు తాను సేకరియిన ఏజంటుగానే వ్యవహరించినట్లు అధికారులకు తృప్తికరంగా బుజువుచేయాలి. అలా జరగకపోతే సదరు అధికారులు ఆ మినహాయింపును ఆ ఏజంటుకివ్వరు. ఏవిధమయిన సాక్ష్యాధారాలు చూపాలి? ఆ అంశంగురించి నే 8 న జరిగిన లెండా దావా వర్తమానసభలో కమీషనర్ చర్చించారు. ఒక భృత్యవర్గం ఏర్పరించడంద్వారా కమీషన్ ఏజంటు తనకు మినహాయింపును కోరవచ్చునని అంగీకరించబడింది. ఒకనమూనా పారం గురించి సలహా ఇవ్వబడింది.

బుజువు వరకు కోసం నికి కమీషన్ ఏజంట్లకు లాగ వ్యవధి ఇవ్వబడింది. కనుక చట్టపు నిబంధనల నుల్లంఘించటం ఎక్కడ ఆధారంలేదు."

శ్రీ స్వర్ణ వేమయ్య వద్దపాకం అగ్రిప్రమాదంపై తీర్చిన తీర్మానం గురించి మాట్లాడుతూ 115 ఇండ్లు కాలిపోయాయని 22 పశువులు 6 పేకలు చనిపోయాయని, మొత్తం నష్టం రు. 1,75,658 అని చెప్పారు వర్తమాన సంవత్సరంలో పైగా ఇది గృహదహన వేరంగా ఆయన అనుమానిస్తున్నట్లు తెలియజేశారు. కుటుంబం 1 కి రు.50/- సహాయం మంజూరైందనీ, నివేదాలు దర్యాప్తు చేశాక నివేదిక సమర్పిస్తామని చెప్పారు. బాధితులకు రక్షణ సహాయం క్రింద వేరే రు. 1000 ఖర్చు శారని అన్నారు.

విద్యుత్ రైలునుండి పడి బాలునిమృతి

మద్రాసు, జూలై 15: నిన్న ఉదయం చెట్‌పట్ దగ్గరపడుతున్న ఎలెక్ట్రిక్ రైలునుండి మణి అనే 16 ఏండ్ల బాలుడు క్రిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు. సాయంత్రము మరణించాడు.

* * *

మద్రాసు, జూలై 15: కేంద్రఆహారశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేటిఉదయం ఇక్కడ పదిహేనులయలో మద్రాసు ప్రభుత్వ మంత్రులను, అధికారులను కలుసుకొని రాష్ట్రంలో ఆహారోత్పత్తి కార్యక్రమాన్ని సమీక్షించారు. ఆహారోత్పత్తిని పెంచవలసిన ఆవశ్యకతను శ్రీ సుబ్రహ్మణ్యం నొక్కి వక్కాణించినట్లు తెలిసింది.

* * *

నిన్న మధ్యాహ్నం శ్రీ సుబ్రహ్మణ్యం జనరల్ ఆస్పత్రిలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంను కలుసుకున్నారు. రాష్ట్రంలో ఆహార సమస్యకు సంబంధించిన సమస్యలన్నిటినిగూర్చి, బియ్యం ధరల నిర్ణయించడాన్నిగూర్చి తాము చర్చించినట్లు ముఖ్యమంత్రి సమీక్ష విలేకరులకు చెప్పారు. ముఖ్యమంత్రి క్రమంగా కోలుకుంటున్నారు.

బస్సు గ్రుద్దుకొని వృద్ధుని మృతి

మద్రాసు, జూలై 15: అన్నస్వామి వీధి (పెరంబూర్ బారక్స్) లో నిన్న స్టేట్ ట్రాన్స్‌పోర్టు బస్సు గ్రుద్దుకొని ఒక వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డారు. జనరల్ ఆస్పత్రిలో నేటి ఉదయం మరణించారు.

బిటన్‌లో భారతీయ సంస్కృతీ కేంద్రం

లండన్, జూలై 15: ఇక్కడి లోకమాన్య తిలక్ మెమోరియల్ ట్రస్టువారు నెలకొల్పదలచిన భారతీయ సాంస్కృతికేంద్రం ఈ ఉభయదేశాల సంబంధాలను పెంపొందించగలదని శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

ట్రస్టువారు చేసిన ఒకవిందు సందర్భంలో శ్రీ కృష్ణమాచారి ప్రసంగించారు. లార్డ్ అట్లీకూడా హాజరైనారు. బ్రిటన్ భారత దేశాలమధ్య పంచి సంబంధాలు ఏర్పడటానికి ఎక్కువదోహదం చేసినవారు లార్డ్ అట్లీ అనీ, భారత్‌కు స్వాతంత్ర్యం ఇవ్వటంద్వారా ఆయన కోఆపరేటివ్ కామన్వెల్తుకు పునాదివేశారనీ, 'ఈ రెండుదేశాలు విడిపోయిన తరువాతనూలే, భారత్‌ను కామన్వెల్తులో వుంచటానికి జవాహర్‌లాల్ నెహ్రూపై ఎక్కువగా ఎదిరేశాయనీ ఆయన అన్నారు.

ట్రస్టు అధ్యక్షుడు పెన్నర్ (బార్కో ఈకేంద్రం స్థాపనకు కావలసిన 350 వేల పౌన్లలో 100 వేలు పోగయాయని చెప్పారు.

రామగుండం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు తాబేలినడక

డాక్టర్ కె. ఎల్. రావు వ్యాఖ్యానం

విజయవాడ, జూలై 15:

రామగుండం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అభివృద్ధి చాలా నెమ్మదిగా ఉన్నదని కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటివనరుల సహాయ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

గత ఆదివారంనాడు ఆదుని రామగుండం, కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టులను సందర్శించివచ్చారు. రామగుండం వద్ద ఉన్న 62 మెగావాట్ల విద్యుదుత్పాదక "యూనిట్" 1967 ముందుగా పనిచేయటం ప్రారంభించవచ్చునని డాక్టర్ రావు తెల్పారు, ఈ పనిని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయటకు విశేషంగా చర్చలను తీసుకొనవలసి ఆయన భావించారు. బొగ్గు, నీరు తగినంతగా లభ్యమవుతున్నదృష్ట్యా అక్కడ 500 మెగావాట్ల యూనిట్‌ను నెలకొల్పే అవకాశం ఉన్నట్టు ఆయన సూచించారు.

కొత్తగూడెంలో 120 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించబడుతున్నది. అంతే శక్తికల మరో యూనిట్‌ను నుంజారుచేశారు. కొత్తగూడెంలో చివరకు 10 లక్షల కిలోవాట్ల విద్యుత్కేంద్రాన్ని నిర్మించటానికోసం నీరు లభించే అవకాశాలు చాలా బాగున్నాయని డాక్టర్ రావు తెల్పారు.

విద్యుచ్ఛక్తి కార్మికుల తగాదాపై చర్చలు

జూలై 19 న సమావేశం

శ్రీ సుబ్బారెడ్డి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 15: విద్యుచ్ఛక్తి కార్మికుల కోర్కెలను పరిశీలించటానికి జూలై 19 వ తేదీన సమావేశం కావాలని నిశ్చయించినట్టు నేడు శాసనసభలో పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా వెల్లడిచేశారు.

ఈ సమావేశంలో తాము, ఆర్థికమంత్రి, పి. డబ్ల్యు. డి, ఆర్థికశాఖల కార్యదర్శులు, శ్రీ పి. సుందరయ్య తదితరులు హాజరు కానున్నట్టు ఆయన తెలియచేశారు. ఆ సమావేశంలో చర్చలద్వారా వారి వివాదాన్ని పరిష్కరించటానికి ప్రయత్నాలు జరుగుతాయి.

అంతకుముందు మంత్రి విద్యుచ్ఛక్తి కార్మికులు తమ కోర్కెలలో కొన్నింటిని నెరవేర్చలేదంటూ ఏప్రిల్ 25, 26 తేదీలలో సమ్మెచేశారని తెల్పారు. వారు కరువుభత్యాన్ని జీతంతో విలీనంచేయటం, పెట్టిన కరువుభత్యాన్ని చెల్లించటం మొదలగు కోర్కెలను కోరుతున్నారు. సమ్మె వ్యవధిలో ప్రభుత్వం నియమించిన విద్యుచ్ఛక్తి సరఫరా చేయటానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసినందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి తెల్పారు. కృష్ణా జిల్లా సంగడల సోడియం నుండి అల్యూమినియం చుట్టలు కొన్ని పోవటం తప్పించి ఇంకెటువంటి నష్టం సంభవించిన వార్తలు రాలేదని ఆయనతెల్పారు.

నెమలివేట నిషేధం

వ్యవసాయ మంత్రి తరఫున నూర్బాషా మాట్లాడుతూ పి. డబ్ల్యు. డి. మంత్రి 1961 సంవత్సరంనుండి ఏడాదిపొడుగునా రిజర్వుడు అడవులు, ఇతర అడవుల్లో నెమళ్ళవేటను పూర్తిగా నిషేధించినట్టు తెలియచేశారు. నెమలి జాతీయ పక్షంగా చేయబడిందని, అందువల్ల ప్రభుత్వం నెమలిని రక్షించదలచితే నకల తర్యలను తీసుకోవలసిందిగా అంతరాష్ట్రీయులకు ఆదేశాలు నిచ్చినట్లు ఆయన అన్నారు.

స్థానిక సంఘాల ఎన్నికలు వాయిదా

హక్కుల మీమాంసపై సభాపతి తీర్పు

హైదరాబాద్, జూలై 13: సంచాయతీ సమితుల స్థానిక సంఘముల ఎన్నికలు వాయిదా వేశామని పంచాయతీ రాజ్యమంత్రి డాక్టరు యం. యస్, లక్ష్మీనరసయ్య మొన్న శాసనసభలో చెప్పవుండవలసిందని, అట్లా చెప్పలేదని ఈ విషయమై హక్కు భంగము కలిగినట్టు తీర్మానముగా భావించవలసిన సభాపతి శ్రీ జి. వి. సుబ్బారెడ్డి శ్రీ విశ్వనాథం లేవదీసిన హక్కుల ప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

హైకోర్టు ఈ విషయమై తీర్పు ఇచ్చిన తరువాత ప్రభుత్వం ఉత్తర్వులు ఏమైనా ఇచ్చిందా అని మొన్న అడుగగా లేదని ప్రభుత్వ పంచాయతీరాజ్య మంత్రి చెప్పారని, స్థానిసంఘం ఎన్నికలను వాయిదావేస్తూ కలెక్టర్లు ద్వారా రాజీ. డీ. లకు ఇచ్చిన ప్రతిని శ్రీ విశ్వనాథంగారు చదివి వినిపించగా ఆ విషయం తాము కాదన లేదని పంచాయతీ రాజ్యమంత్రి అన్నారు.

మరి ఏ ఉత్తర్వు ఇవ్వలేదని చెప్పారాలేదా అని శ్రీ తెన్నేటిగట్టిగా అడిగారు. వారు ఈ ఉత్తర్వు ఇచ్చారని, వేరే ఏమీ ఇవ్వలేదని చెప్పి వుండవలసిందని సభాపతి అన్నారు.

మరి జూలై 29 న ఏర్పాటు అయినబిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నిక వాయిదావేయనీ తమకు కలెక్టరు వ్రాసినదానికి ఏమి చెబుతారు. అని శ్రీ పి. రామచంద్రారెడ్డి ప్రశ్నించగా దానిని గూర్చి తాము చెప్పలేమని మంత్రి అన్నారు.

సభ్యులకువచ్చినఉత్తరాలుగూర్చి మంత్రిని అడిగితే ఏమి చెబుతారని సభాపతి అన్నారు.

శాసనసభ 95 వ నిబంధన ప్రకారము ప్రతిపక్షనాయకులు పంచాయతీసమితుల ఎన్నికలుగూర్చి చర్చకు ఇచ్చిన తీర్మానాన్ని త్రోసి వేశామని బిల్లుపై చర్చలో వారి అభిప్రాయాలు చెప్పవచ్చునని సభాపతి అన్నారు. ప్రతిపక్షమువారి కోరికపై 15 వ తేదినగూడా సభను జరపడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు. తరువాత 16 వ గూడా సభ జరపడానికి అంగీకరించారు.

మహిళా సంక్షేమ విభాగం వ్యవహారం

శ్రీమతి సదాలక్ష్మి ప్రకటన

హైదరాబాదు, జూలై 15: నిన్న శాసనసభలో మహిళా సంక్షేమ విభాగం డైరెక్టరు వ్యవహారంపై ప్రకటన చేస్తూ—

శ్రీమతి సదాలక్ష్మి ఇచ్చిన ప్రకటనలో ఇట్లా పేర్కొన్నారు: మహిళాసంక్షేమ విభాగ డైరెక్టరు అక్రమపద్ధతులు, అవకతవకలు గురించిన వివరాలనివియుక్త ప్రశ్నలబాలనోపాధ్యాయ అల్పసంఖ్యాకప్రశ్న చేసివున్నారు. ఆప్రశ్న సందర్భంలో నేను వివరాలు సంపాదించవలసిందిగా కోరాను. మహిళా సంక్షేమ విభాగంలో అసంతృప్తికర పైన పరిస్థితులను గురించి వివరాలనేవి దానిని బాగుచేయడానికి సిఫార్సులు చేయవలసిందిగా కోరుతూ ప్రభుత్వం నియమించివున్న ముగ్గురు సభ్యుల సంఘం పరిశీలనచేసి తేల్చిన అంశాలను అందుకు సంబంధించిన ఉద్యోగులు పాటు అంటజేశారు. అయితే సభ్యులు ప్రశ్నలు అంశాలకు సంబంధం లేకుండా వుండటం చూచి తిరిగి నేను ఆ కార్యాలయం వారిని ప్రశ్నలకుమాటిమాధానంపంపవలసిందిగా కోరాను. ఇట్లా నేను అనేక ఆదేశాలు ఇచ్చిన అనంతరం, సదరు "అవక తవకలను" గురించి, 'అక్రమాలను' గురించి ప్రభుత్వం సరియైన వారిద్వారా దర్యాప్తు జరిపిస్తున్నట్లు అవిష్కరించబడింది. 1964 జూలై 7 వ ఇచ్చిన సమాధానాలలో ఈ విషయాన్ని నేను చాలా స్పష్టంగా చెప్పివున్నాను. గోప్యముగా వుంచవలసినవన్నీ రాచ్చి బయటపెట్టినట్లయితే దర్యాప్తు కొనసాగింపుకు ప్రతిబంధం ఏర్పడుతుందని గూడా చెప్పాను. మహిళా సంక్షేమ విభాగం డైరెక్టరుపై అవక తవకలు, అక్రమాలుగూర్చిన ఆరోపణలు ముగ్గురు సభ్యులసంఘం ముందు దాఖలుపరచబడినాయని, వారు వాటిని పరిశీలిస్తున్నారని కొంత గందరగోళం వుంది.

"సభవారిముందు వుంచబడిన ముఖ్యమంత్రి ప్రకటనగూడా నేను ఈ ముగ్గురుసభ్యుల సంఘం పనిని గూర్చి చెప్పి వున్న సమాధానాలను ధృవపరుస్తున్నది అయిన్నగు సభ్యుల సంఘం మహిళా సంక్షేమ విభాగం డైరెక్టరు అవకతవకలనుగాని, అక్రమాలను గాని పరిశీలించడం లేదు. ఆ విభాగాన్ని బాగు పరిచే పద్ధతులనుగూర్చి మాత్రమే దర్యాప్తు చేసింది. సదరు అక్రమాలు, అవక తవకలు గూర్చి దర్యాప్తు వేరే సాగుతున్నది.

"ఆ ఆరోపణలు, వాటిని గూర్చి దర్యాప్తు ఎవరు జరుపుతున్నది ఇప్పుడు పూర్తిగా బయట పెట్టదానికీలేదు. అందువల్ల ఆ దర్యాప్తుకే ప్రతిబంధకం ఏర్పడుతుంది. అంతేకాక ఇందుకు సంబంధించిన ఆఫీసర్ పేరుకుగూడా మచ్చవస్తుంది.

"ఈ దర్యాప్తు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి, తగినచర్య తీసుకుంటుంది."

రాష్ట్రపతి రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, జూలై 15: రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ దక్షిణాది పర్యటన ముగించుకొని నేడు స్వగృహానికి చేరుకున్నారు. రాగానే ఆయన ప్రధాని శ్రీ శాస్త్రిని చూచారు. శ్రీ శాస్త్రితో అరగంటపాటు గడిపారు.

చైనా బర్మా రహస్య చర్చల్లో "కీలకం"

పెకింగ్, జూలై 14: బర్మానుంచి తిరిగి వచ్చిన అనంతరం నేడు చైనా ప్రధాని చౌ ఎన్‌లై, విదేశాంగమంత్రి శ్రీ చెన్‌యీలు నేటి మధ్యాహ్నం ఇరాకీ విప్లవదినోత్సవపు విందుకు హాజరైనారు.

నేడు ఎందుకు బర్మాకు వెళ్ళింది ఇప్పటికీ గుప్తంగానుంది. సమిష్టి ప్రకటనలో అయితే బర్మాలో నేరు ఆగ్నేయఆసియా సమస్యలను గురించి చైనా—బర్మా వ్యాపారాన్ని గురించి చర్చించబడ్డట్లున్నా, ఆ యాత్ర యొక్క అసలుప్రాధాన్యం ఏమిటో తెలియక ఇచ్చటి దౌత్యవర్గాలవారు సుధనసడుతున్నారు.

బర్మా—చైనా మధ్య 1960 లో నిర్రాక్రమణసంధి ఒకటి జరిగింది. అందులోని మూడవ అంశాన్ని ఇప్పుడు ఎంకుదు ప్రత్యేకంగా ఇందులో పునరుద్ఘాటించవలసివచ్చిందో తెలియకుండా వుంది.

ఉభయపక్షాలు ఒకరిమీద ఒకరు దూరక్రమణ చర్యలు జరపరాదని, ఇందులో ఏ ఒక్కరూ పైచేయిదంతగాని నిర్మించబడిన సైనిక మండలాలలో చేరమనిగూడా ఆ సమిష్టి ప్రకటనలో ఉద్ఘాటించబడింది.

ఆసమిష్టి ప్రకటనలో ఈభాగం చైనా ప్రధాని: విదేశాంగ మంత్రుల చైనాయాత్రలో వున్న కీలకాన్ని వ్యక్తం చేయడానికి కొంత వరకు సమర్థం ఏమోనని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ అంశం ఇందులో వున్నందువల్ల బర్మా మీద చైనా ఎప్పుడు గాని దాడి చేయదని చౌ మీ ఇవ్వడానికి ఈ ఇద్దరు ఇట్లా బర్మాకు వెళుతూ వుంటారనేభావం ఢిల్లీలోని రాజకీయవర్గాలలో గూడా కల్గుతున్నది.

లావోస్‌లోగాని, వియత్నాంలోగాని పరిస్థితి తీవ్రతరం అయి అమెరికాలో ఘర్షణకు దిగేందుకు చైనా సిద్ధపడితే, అప్పుడు చైనా తన భూభాగాన్ని అతిక్రమిస్తుందే మోనని బర్మా భావించ వుండవచ్చునని కొందరు భావిస్తున్నారు.

అంతేకాక ఉత్తర బర్మాలోని కాచిన్ ప్రాంతంలో నివసిస్తున్న కొండజాతి జనం నేపాలో ప్రవేశించే పరిస్థితి అక్కడ కల్లడంలోగూడా చైనా చెయ్యి ఏమన్నా వున్నదేమోననిగూడా బర్మా భయపడివుంటుందని మరికొందరు భావిస్తున్నారు.

దీనికితోడు బర్మాలోని చైనీయుల పనస్యగూడా ఒకటి వుంది. సోషలిష్టు ప్రయోగానవరాలలోనం బౌద్ధులు దాదుడు ధనాలకు వ్యాపారాన్ని పరిమితుకుచ్చి బర్మా, ఈప్రయోగంకోసం చైనావారి అన్యాయనుగూడా ఉపయోగించుదని ఎక్కడా లేదు. అయితే చైనావారు ఇంతవరకు తమ పరిస్థితినిగూర్చి ఎటువంటి అసమ్మతిని తెలియపరచలేదు. కాని ఈపరిస్థితి ఇట్లా ఎంతకాలం సాగుతుంది? అందువల్ల ఈ సందర్భంలో చైనా నాయకులు ఈ అన్న విషయాలను గూర్చిన్నీ బర్మానాయకులతో చర్చించవుండవచ్చునని గూడా అనుకుంటున్నారు.

దాస్ కమిషన్ నివేదిక

క్రింద చర్యలు

పంజాబ్ ప్రభుత్వానికి కేంద్ర ఉద్యోగి సహాయం

న్యూఢిల్లీ, జూలై 15: దాస్ కమిషన్ నివేదికను పరిశీలించి, దానిక్రింద ఇంకా తీసుకోవలసిన చర్యలను గురించి పంజాబు ప్రభుత్వానికి సహాయం చేసేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఒక సీనియర్ ఉద్యోగిని పంపనున్నట్లు తెలియవస్తున్నది.

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ రావ్‌కిషన్ అభ్యర్థనను పురస్కరించుకొని ఈ సహాయం సమకూర్చబడుతున్నది.

పరపతి మార్కెటింగు పంపిణీ రంగాలలో కృషి

సన్నిహిత సమన్వయానికి పథకం

బొంబాయి, జూలై 15: పరపతి, పరుకుల మార్కెటింగు, ప్రాసెసింగు, పంపిణీ, ఈ నాలుగింటిమధ్య సన్నిహిత సంబంధం ఏర్పరచగల ఒక పథకం గురించి భారతప్రభుత్వం ఆలోచిస్తున్నది. గ్రామీణ సహకారసంఘాలు రైతులకు అప్పులివ్వగా, మార్కెటింగు—ప్రాసెసింగు సంఘాలు ప్రాథమిక ఉత్పత్తిదారులు తమ శ్రమకు పూర్తిలాభం పొందేట్లు సహాయపడుతాయి.

ఈ విషయం కేంద్ర సహకారశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నేడిక్కడ వాడకందారుల సహకారసంఘాధికారుల ప్రథమ శిక్షణ కోర్సుకు ప్రారంభంగూర్చి వెల్డడించారు. వాడకందారుల అవసరాలు — ఉత్పత్తిదారుల అవసరాలు రెండూ ఎగుడు దిగుడులుగా వుండకుండా, కట్టుదిట్టంచేసే ఉద్దేశంతోనే ఈ పథకం రూపొందిస్తున్నామన్నారు. లేని పక్షంలో ఒకరి దురాశ ప్రణాళికాబద్ధ పురోభివృద్ధిని నాశనంచేస్తుందంటే హెచ్చరించారు.

"దేశ ఆర్థిక వ్యవస్థ మారుతున్నదశలో వాడకందారులకువ్యాయంగా సరుకు పంపిణీ కాగల పథకం అవసరం. అందుకే వాడకందారుల సహకార సంఘాలను స్థాపిస్తున్నాల ఇటీవలే 3 పథకాలు ప్రారంభమైనవి. అవి, 50 వేలు, అంతకుమించి జనాభాగల పట్టణాలలో వాడుకందారుల సహకార సంఘాలు విరివిగా స్థాపించడం, పారిశ్రామిక కార్మికులకు విడిగా ఇట్టివే ఏర్పాటుచేయడం, కేంద్ర ఉద్యోగులకు వేరే నెలకొల్పడం. ఈ 3 పథకాలకు అయ్యే ఖర్చు రు. 10 కోట్లు ప్రభుత్వమే భరిస్తుంది."

చతుర్థ ప్రణాళికలో రైల్వేలు, రోడ్లఅభివృద్ధి

కార్యబృందాలు చేసిన సూచనలపై ప్రణాళికా సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 14: రవాణా, తపాలా, ప్రచారశాఖలకు అయా మంత్రిత్వశాఖలు, కార్యబృందాలు, చతుర్థ ప్రణాళికలో రు 4036 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించాయి. ఈ ప్రతిపాదనను యిప్పుడ

తిరుపతిలో ఆధ్యాత్మిక చింతన కార్యకలాపాలు

రెండులక్షల ఖర్చుతో ప్రత్యేక పథకం: సంఘంతోపాటు నిర్వాహకుని నియామకం

(స్వకీయ విశేషము)

తిరుపతి, జూలై 15: తిరుమల తిరుపతి దేవస్థానంధర్మకర్తలమండలిసమావేశం నిన్న అధ్యక్షులు శ్రీ కల్లూరి వెంకయ్యగారి అధ్యక్షతను సమావేశమై, ఎంతో ప్రాధాన్యతగల తీర్మానములను చేసింది.

తిరుమల దేవాలయములో ధర్మ దర్శనపు కాలములో వేదపారాయణ, హరికథలు, పురాణ కాలక్షేపములు, గ్రంథపఠనములు, భరతనాట్యములు, సంగీత కచేరీలు, బుర్రకథలు, మొదలగు సంస్కృతి కార్యక్రమములు కొనసాగించుటకును పవిత్ర తిరుమలను సదా ఆధ్యాత్మిక చింతన సదాచారానుసరణకు అనువగు వాతావరణము కల్పించుటకుగాను ఒక కార్యక్రమము నిర్ణయించుటకు, దానిని అమలుపరచుటకు ఒక సంస్థను ఆర్షసంస్కృతసంస్థ అన్న పేరుతో స్థాపించుటకు తీర్మానించారు. ఇందుకుగాను నెలకు 10 వేల రూపాయలు ఖర్చుపెట్టుటకుకూడా తీర్మానించారు. గత బడ్జెట్టు సమావేశములో ఇందుకుగాను 1964-65 లో 2 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ వ్యవహార నిర్వహణకు శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రిగారిని నియమించారు.

పండిత సభ జరిపి తగు కార్యక్రమమును నిర్ణయములను చేయుటకు యేర్పాట్లు జరిగినవి. కార్యక్రమమును తయారుచేయుటకు ఒక ఉపసంఘాన్ని శ్రీయుతులు డి. టి. తాతాచారి, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, తిమ్మావఝ్ఝల కోదండ రామయ్య, టి. కె. వి. ఎస్. నుదర్శనాచార్యులు వి. యస్ వెంకట నారాయణగార్లతో నియమించారు.

దేశం నలుమూలలనుండి, శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులనుండి, భక్తసమాజములనుండి, తమ, తమ ప్రాంతములలో తిరుపతి దేవస్థానం సమాచార కేంద్రములను-నెలకొల్పి శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యమును ప్రచారము చేయుటకు, హిందూమత ప్రబోధమునకు తోడ్పడుటకు, శ్రీ స్వామివారి సాహిత్యము విక్రయించుటకు, సంస్కృతి సంగీత, సాహిత్య గోష్ఠులు, పాటలు స్వామివారి కీర్తనలపై జరుపుటకు తగు యేర్పాట్లు చేయాలనివచ్చిన విన్నపములను, బోర్డు ధర్మకర్తలు చర్చించి, యీ క్రింది పట్టణములలో సమాచార కేంద్రములుస్థాపించుటకుతీర్మానించారు.కలకత్తా,పండ్ పండ్‌పూరు,భోంగీర్ దేవనగిరి,కోయంబుత్తూరు, తిరుమూరు, కాంచీపురం ఈవీడు కేంద్రములు, ఇప్పుడున్నవానితోకలిపి మొత్తం 19 కేంద్రము లగుచున్నవి. ప్రస్తుతం వున్న వాటిలో ప్రధానమైనవి. మదరాసు, ఢిల్లీ, బెంగుళూరు, హైదరాబాదు, మంగుళూరు, భద్రాచలం, శ్రీశైలం, విజయవాడ మొదలగునవి.

రవాణాశాఖలో మోసం

తిరుపతి దేవస్థానం రవాణా వర్క్‌షాపులోని అవకతవకలగురించి దర్యాప్తుచేసిన టి. టి. డి. బోర్డు సభ్యుడు శ్రీ పి. జగన్నాథం సమర్పించిన నివేదికనుకూడా బోర్డువారు పరిశీలించారు. మోటారు విడిభాగాలు వగైరాలు నికారుసైనవానిగా, నికారుసుకానివానిని పూర్తి ఖరీదుకుకొని దేవస్థానాన్ని మోసం చేసినట్టు ఈ నివేదికవల్ల తెలియవచ్చింది. దీనిపైన మరింత దర్యాప్తుచేయగా నిర్లక్ష్యమైన నిదర్శనాలు కొన్ని వెల్లడి అయినవి. ఈ విషయాలతోపాటు పోలీసుచర్య తీసుకోవాలని సిఫారసు చేస్తున్నా మరొక నివేదిక ఆధారంగా కూడా దేవస్థానం బోర్డువారు అన్ని సంగతులు విచారించారు. రవాణాశాఖ జనరల్ మేనేజరు దీనికిబాధ్యుడని బోర్డువారు నిర్ణయించి, మరి ఉత్తరువులు వచ్చేవరకు ఆయనిని సస్పెన్షనులో వుంచాలని నిర్ణయించారు. న్యాయశాస్త్రజ్ఞుల సలహా తీసుకొని తదితర చర్యలు తీసుకొనడానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసుకు తగిన అధికారాలు ఇచ్చారు.

పోస్టాఫీసు మార్పు

రాజమండ్రి, జూలై 15: ఇక్కడ గోదావరి స్టేషన్ సమీపంలో ఉంటూన్న హెడ్ పోస్టాఫీసు మొన్నటి నుండి ఇన్నీసు పేటలో తాలూకాఫీసు వద్ద గల సబ్2 ఆఫీసు భవనంలోకి మార్చబడినది. (స్వ. వి)

ఈనెల 9 వ తేదీన లండన్‌లో కామన్వెల్తు ప్రధానుల సమావేశానంతరం భారత సమాచార, బ్రాడ్‌కాస్టింగ్‌శాఖలమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 'మార్ల్‌బరోహౌస్' నుండి బయటికి వస్తున్నప్పటి చిత్రం. భారత ప్రధాని శ్రీ శాస్త్రి ప్రతినిధిగా ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కామన్వెల్తు ప్రధానుల సభకు హాజరయ్యారు. —యు. పి. ఐ.]

రాష్ట్రవార్తలు

గుంటూరులో మున్సిపల్ ముసాఫిరీ బంగళా

ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

(స్వకీయ విశేషము)

గుంటూరు, జూలై 15: ఇక్కడ పురపాలకసంఘంవారు కట్టిస్తున్న ముసాఫిరీ బంగళాకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం శంకుస్థాపన చేశారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య ముఖ్యమంత్రికి స్వాగతంచెబుతూ జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరెడ్డిని అభినందించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అక్టోబరు 15 వ తేదీ పాండిచేరిలో అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశం జరుగుతుందని, అప్పటికి యీ బంగళా నిర్మాణాన్ని పూర్తిచేయవలసిందిగా పురపాలకసంఘ వారిని కోరారు. ఆడపిల్లల కాలేజి ఉద్యోగార్థం మున్సిపల్ ముసాఫిరీ బంగళాను ప్రభుత్వం తీసుకున్నప్పుడు కొంత ఆయాస్థితి ప్రకటించబడినదంటూ, స్త్రీ విద్యాభివృద్ధి అవశ్యకతను నొక్కి వక్కాణించారు. విశాఖంగావచ్చినదు 3 లక్షలతో ఆడపిల్లల కళాశాల యీ ఏడాదినుంచి ప్రారంభించబడుతుందని, వచ్చే ఏడాదినుండి నిజామాబాద్‌లో కూడా స్త్రీల కళాశాల ప్రారంభించబడు ఉదనీ ముఖ్యమంత్రి చెప్పారు. కేంద్రప్రభుత్వ ఋణ సౌకర్యాలను వినియోగించుకొని, యీ ముసాఫిరీ బంగళాను విదేశీ యాత్రికులను ఆకర్షించేవిధంగా నిర్మిస్తారని ఆశిస్తున్నామన్నారు.

సభకు అధ్యక్షవహించిన మంత్రిశ్రీ అలపాటి వెంకట్రామయ్య మాట్లాడుతూ, యాత్రికులకు అనుకూలమైన మంచి వసతి కల్పించ పూనుకున్నందుకు పురపాలకసంఘం వారిని అభినందించారు. యాత్రికులకు వసతి గృహాల నిర్మాణార్థం కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం పొందడానికి ప్రయత్నించవలసిందిగా పురపాలకసంఘానికి సూచించారు.

మున్సిపల్ డిప్యూటి కమిషనర్ శ్రీ కె. సత్యనారాయణ నివేదికను చదివారు. పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. అంకమ్మ వందన సమర్పణచేశారు.

ఘనస్వాగతం

నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యిక్కడకురాగానే వారికి ఘనస్వాగతం యివ్వబడినది. 'గోల్డన్‌టోబాకో కంపెనీ'దగ్గర మున్సిపల్‌ఛైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య, పట్టణాంధ్రసంఘాధ్యక్షుడు శ్రీ జి. వి. పుణ్యయ్యశాస్త్రి, శ్రీ వై. కె. ఎస్. ప్రకాశరావు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. నారపరెడ్డి, శ్రీ టి. రంగారెడ్డి, కలెక్టరు శ్రీ శ్రీనివాసాచారి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. ఎం. రాధాకృష్ణన్ నాయర్, అధికార పట్టణప్రముఖులు, అధికారులు, ప్రత్యేకంగా నిర్మించిన పందిరిలో స్వాగతంచెప్పారు. ముఖ్యమంత్రిని పూలమాలలంకృతుని జేశారు. గోల్డన్ టోబాకో కంపెనీ మేనేజరు శ్రీ మంగళదాస్ ఠాకర్ ముఖ్యమంత్రికి అల్పాహార విందు చేశారు. అక్కడినుండి మున్సిపల్ ముసాఫిరీ బంగళా నిర్మిస్తున్న స్థలంవరకు, దారి పొడువునా ముఖ్యమంత్రికి ప్రజలు స్వాగతం పలికి పూలమాలువేశారు.

విజయవాడ డివిజన్ రైల్వే స్టేషన్‌మాస్టర్ల సమావేశం

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

విజయవాడ, జూలై 14: విజయవాడ డివిజన్ స్టేషన్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల ప్రత్యేకసమావేశం దక్షిణరైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యాన ఇక్కడ జరిగింది. యూనియన్ కార్యదర్శి శ్రీ జి. రామచంద్రన్ అధ్యక్షత వహించారు.

భారతరైల్వే ఉద్యోగుల సమాఖ్య మండల కార్యదర్శి శ్రీ పి. గోవిందమీనన్ సభను ప్రారంభిస్తూ స్టేషన్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లను వారి సంఘమూ, జాతీయ సమాఖ్య ఏ విధంగా మోసపుచ్చిందీ పేర్కొన్నారు.

మధ్య తూర్పురైల్వే మండలి అఖిల పక్ష సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ జె. రాసులింగయ్య సాహసోపేతమైన పోరాటంలో నిష్కల్మషమైన నడవడి కలిగి ఉండాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

డివిజన్ కార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణ స్వాగతం చెప్పారు. శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

ఇటీవలి రైల్వే బోర్డు ఉత్తర్వులవల్ల కొత్త వారు కొద్దిమంది సహా ఎ. ఎస్. ఎమ్‌లు మాత్రమే లాభం పొందుతారని, మెజారిటీకి ఫలితం ఏమీ లేదనీ అందువల్ల అందరికీ దక్కు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ సమావేశం తీర్మానించింది.

ఎస్. ఎం. ఎ. ఎస్. ఎం.లలో 75శాతం వరకు కనీస గ్రేడ్‌లలోనే ఉంచినందున ప్రమోషన్‌లకు అవకాశం పోతున్నదనీ, అందుచేత ఈ విషయమై లంబోళన జరుప వలసినదనీ అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్యను కోరుతూ మరో తీర్మానం చేశారు.

ఉద్యోగులకు శిక్షలు

న్యూఢిల్లీ, జూలై 15: కేంద్ర పర్యవేక్షణ శాఖలోని వివిధ విభాగాలలో పని చేస్తున్నఉద్యోగులలో కొందరు అవకతవకలు కొనసాగించి దేశానికి గాను గత మాసంలో శిక్షింపబడినట్లు అధికారికంగా ప్రకటింపబడింది.

పరిపాలనా విధానాల పునర్వ్యవస్థీకరణ

పంచాయతీరాజ్య పథకంద్వారా పాతపద్ధతులు నిరుపయోగమైన స్థితి

అహమ్మదాబాద్, జూలై 14: పంచాయతీరాజ్యపథకం సాధించిన అర్థికాభివృద్ధి, ఇతర మార్పుల దృష్ట్యా వెనుకటి పద్ధతులలో చాలాభాగం నిరుపయోగమైపోయాయనీ, పరిపాలనా పద్ధతులను హేతుబద్ధం చేయవలసిన అవసరం ఎంతైనా కనిపిస్తున్నదనీ, గుజరాత్‌లోని "శబర్‌కంతా పీల్డ్ స్టడీ ప్రాజెక్టు" సమర్పించిన నివేదిక వెల్లడించింది.

జిల్లా పరిపాలనా యంత్రాంగాన్ని పరిశీలించే నిమిత్తం, ప్రణాళిక సంఘం 1964లో రచయారుచేసిన యీపథకంక్రింద ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దేశం అంతటిలోను ప్రప్రథమంగా గుజరాత్‌లోని శబర్‌కాంత జిల్లా ఎన్నిక చేయబడ్డది.

కొత్తగా రూపొందుతున్న పరిపాలనా యంత్రాంగంద్వారా పరిపాలనా పద్ధతులను హేతుబద్ధం చేయటంలో మార్గదర్శకంగా ఉండేందుకు నీలుగా దర్యాప్తు ప్రారంభించటానికి అప్పట్లో ప్రణాళికా శాఖమంత్రి శ్రీ జి. ఎల్. నందా ఎంతో ఆసక్తి ప్రదర్శించారు.

పరిపాలనాయంత్రాంగాన్ని తీర్చిదిద్దటానికి, విధానాలకు సంబంధించిన లోపాలను, అడ్డంకులను, దుష్ప్రవిధానాలను యింకా యితర చిక్కులను తొలగించటానికి యీ ప్రాజెక్టు అనేక చర్యలు సూచించింది.

ఈ సూచనలు నాలుగువిధాలుగా ఉన్నాయి: పాలక సిబ్బంది,పాలకవిధానాలు, అవినీతి, ప్రజా సంబంధాల చర్యావేదిక.

పాలక సిబ్బంది పాటవాన్ని అభివృద్ధి పరచాలంటే సిబ్బందిని సరిలయిన పద్ధతిలో పనిలోకి తీసుకోవటం ముందు అవసరమని ఒక పరిశీలకబృందం రచయారుచేసిన యీ ప్రాజెక్టు నివేదికస్పష్టం చేసింది.

సర్వీసులోఉన్న ప్రభుత్వోద్యోగుల శిక్షణకు పునశ్చరణ-రిఫ్రెషర్, రీఓరియంటేషన్-తరగతులు ఏర్పాటు చేయాలని యీ బృందం సూచించింది. అయా కార్యాలయాలు సాధ్యమైనంత వరకు పనిచేయటానికి తగినంత వసతి సదుపాయము, అనుకూలమైన ఉద్యోగ పరిస్థితులు సమమైన పద్ధతిలో పనివిభజన జరగాలనిగూడా యీ బృందం సిఫార్సు చేసింది.

అవినీతి అన్నది సమాజంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల బింబప్రతిబింబ పూర్వకమైన చర్యేనని పరిశీలనబృందం వ్యక్తం చేసింది.

పరిస్థితిని సరిదేయటానికి 1. వీరం నిరూపింపబడినప్పుడు ఉద్యోగికి తీవ్రమైన గమ్మిక్షవిధించాలి. 2. ప్రజలతో సంబంధాలు క్రమమైన మార్గాల్లో జరగాలి."

ప్రజలు తమ సాధకబాధకాలను చెప్పుకోవటానికి ఒక చర్చావేదిక ఏర్పాటుకావాలి" అని యీ బృందం తెలిపింది.

కొత్తగూడెం థర్మల్ కేంద్రం

డా॥ కె.ఎల్. రావు సందర్శన

కొత్తగూడెం, జూలై 14: కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖల సహాయ మంత్రి డా. కె. ఎల్. రావు నిన్న ఇక్కడ నిర్మించబడుతున్న థర్మల్ కేంద్రమును సందర్శించారు.

థర్మల్‌కేంద్రం నిర్మాణానికి సంబంధించిన పలు విషయాలనుగూర్చి డా. రావు ఇంజనీర్లతో చర్చించారు.

ఈ థర్మల్‌కేంద్రములో 4 యూనిట్లు వుంటాయి. ఒక్కొక్క యూనిట్ 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది. తృతీయ ప్రణాళికాకాలంలో 2 యూనిట్లు నెలకొల్పబడుతుంది. తక్కిన రెండు 4 వ ప్రణాళికాకాలంలో నెలకొల్ప బడుతవి.

కిన్నెరసాని ప్రాజెక్టును కూడా డా. రావు సందర్శించారు. కిన్నెరసాని ప్రాజెక్టుపని జరుగుతున్నది. ఈ ప్రాజెక్టునుండి కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి అవసరమైన నీటిని సరఫరా చేయడం జరుగుతుంది.

డా. కె. ఎల్. రావువెంట ఆంధ్రదేశ్ ఎలెక్ట్రిసిటీ బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. ఎ. నరసింగరావు వున్నారు.

డా॥ జయసూర్యకు శ్రద్ధాంజలి

విజయవాడ, జూలై 14: కృష్ణా జిల్లా హోమియోపతి వైద్యసంఘ సభ్యులు ఇటీవల శ్రీ జి. వీరభద్రాచార్యులు అధ్యక్షతను సమావేశమై డాక్టర్ ఎస్. ఎం. జయసూర్య మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు. భారత హోమియో వైద్య ధన్వంతరిగా శ్రీ జయసూర్యను ఈ తీర్మానంలో శ్లాఘించారు. (స్వ. వి)

ఉస్మానియా: డిప్లొమా పరీక్షల ఫలితాలు

హైదరాబాద్, జూలై 14 గత మే, జూన్ మాసాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు జరిపిన క్రింది డిప్లొమా పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారి నంబర్ల వివరము.

లైబ్రరీ సైన్సులో డిప్లొమా

2 వ డివిజన్‌లో ఉత్తీర్ణులు — 2 4 5 6 8 13 18 21 23 37 39 44

సాధారణంగా ఉత్తీర్ణులైనవారు 1 3 7 10 12 19 22 35 36 38 40 41 42 43.

ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిప్లొమా

డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణులు 22 మాత్రం.

సాధారణంగా ఉత్తీర్ణులైనవారు: 1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21 23 25 27 28 29 30 32.

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డిప్లొమా

2 వ డివిజన్: 12 మాత్రం.

3 వ డివిజన్‌లో: 3 4 5 7 8 9 10 13 16 19 21 22 23 25.

ఫ్రెంచిలో సీనియర్ డిప్లొమా

డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణులు 4 మాత్రం.

ప్రతిభాక్రమంగా ప్రథమ శ్రేణిలో: 3, 2, 5.

సాధారణంగా: 1, 6.

ఫ్రెంచిలో డిప్లొమా

1, 9, 10, 11, 14, 19.

జర్మన్‌లో సీనియర్ డిప్లొమా

ప్రతిభాక్రమంగా డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణులు — 7, 8.

ప్రతిభాక్రమంగా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు — 4,5

సాధారణంగా ఉత్తీర్ణులు — 3, 6, 9, 10.

జర్మన్‌లో డిప్లొమా

1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 19 20 21 23 24 25 30 32.

15 శతాబ్దాల క్రిందటి సంస్కృత తాళపత్ర గ్రంథం

టర్క్‌మేనియా ప్రత్యేకాలలో లభించిన వైనం

న్యూఢిల్లీ, జూలై 15: రష్యాలోని టర్క్‌మేనియా రాష్ట్రంలో 'ఫా ల్ మా ర్వ్' అనేపట్టణంవద్ద సాగింపబడుతున్న చరిత్రసంబంధమైన త్రవ్వకాలలో ఒకసంస్కృత గ్రంథం లభ్యమైంది. ఇది చక్కగా అలంకరింపబడిన పాత్రలో వుంది. ఇది మూడు భాగములుగల గ్రంథం.

ఈ విషయాన్ని సోవియట్ అర్థశాస్త్రవేత్త శ్రీ జి. కొషెలెంకో తెలుపుతూ, టాస్‌వార్తాసంస్థ చెబుతున్న దన్నిబట్టి ఈ గ్రంథం తాళపత్రాల గ్రంథం. దాదాపు 15 శతాబ్దాలపాటు ఈ పాత్రతోసహా భూగర్భంలో వుండిపోయింది. ఇప్పుడు దానిని పునరుద్ధరించడానికి, అందులోని విషయం ఏమో తెలుసుకోడానికి, ఇది అప్పగించబడింది.

ఈ నిపుణులు ఆ పనిని ఎప్పుడు పూర్తి చేస్తారు అని సోవియట్ ప్రాచ్య భాషా పండితులు నిరీక్షిస్తున్నారు. ఈ గ్రంథంమూలంగా పురాతనకాలంలో మధ్య ఆసియాకు, భారత దేశానికి వున్న సంబంధ బాంధవ్యాలు ఎటువంటివో ఇందువల్ల బాగా విశదం కాగల అవకాశం వున్నదని ఈ పండితులు భావిస్తున్నారు.

ఇప్పుడు ఈ గ్రంథంవున్నపాత్ర 4, 5 శతాబ్దాలకు చెందినదిగా గోచరిస్తున్నది. పాత్రమీద అందమైన బలుగుపని చేయబడింది. ఆర్థశాస్త్రవేత్తలు ఈ పాత్రను చాలా విశిష్టమైనదానిగా భావిస్తున్నారు.

టి. టి. కృష్ణమాచారి

న్యూఢిల్లీ, జూలై 15: భారత ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సోమవారంనాటికి న్యూఢిల్లీ చేరుతుంటారు. అయన లండన్‌లో 19 న బయలుదేరగలరని తెలుస్తున్నది.

కాంగ్రెసు కార్యకర్తలకు కేంద్రమంత్రుల హితవు

విజయవాడ, జూలై 14: కాంగ్రెసు కార్యకర్తలు క్రమశిక్షణతో పని చెయాలని ఇద్దరు కేంద్ర మంత్రులు— కలోనెల్ డి. ఎస్. రాజు, డా. కె. ఎల్. రావుహితవు ఇచ్చారు.

వారుభయులు ఇక్కడ కాంగ్రెసు కార్యాలయంలో పట్టణ కాంగ్రెసు సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు.

పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ మృతితో కాంగ్రెసు వారి బాధ్యత పెరిగిందని వారన్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన గృహనిర్మాణాలు ఈ మధ్యనానికి చెడ్డ పేరును తెచ్చిపెట్టాయని, ఇటువంటి సంఘటనలు మళ్ళా జరగకుండా చూడటం ప్రతి పౌరుని విధి, ముఖ్యంగా కాంగ్రెసు వారివిధి అని డాక్టర్ కె. ఎల్. రావు ఉద్ఘాటించారు.

రాజమండ్రి శ్రీ కృష్ణాలో విజయవంతంగా 13-వ వారం నడుస్తోంది

నేడే మ్యాట్నీతో ప్రారంభం!

హరిహరమహల్ · గుంటూరు

గీతాంజలి వారి కోహిరా

వహీదా, విశ్వజిత్, లలితాపవార్ మొ॥

సంగీతం: హేమంతకుమార్ దర్శకత్వం: బీరేన్ నాగ్

త్వరలో: పూర్ణా, సైజాగ్.

పూర్ణాప్రొడక్షన్స్ విడుదల

"నాకు తెలిసిందల్లా యీ సంగీతమొక్కటే. నాకు అత్యంత ప్రియమైనది. దాని సేవే నా పరమావధి. దానికోసమే జీవిస్తున్నాను. ఆనందం, అన్నింటినీ మించిన ఆనందం ఏమిటంటే—ఇంటింటా సంగీతాన్ని వినడం—అని నా దేశ ప్రజలకు గట్టిగా నొక్కి చెప్పగలను. ఫిలిప్స్‌వారు శ్రేష్ఠమైన వారి రేడియోల ద్వారా యిట్టి అవకాశాన్ని కల్పించి గొప్ప ప్రజాసేవ చేయుచున్నారు."



ఉస్తాద్ బడే గులామాలి

గాయక శిఖామణులలో కరవటి కోవకు చెందినవారు. వారి అనమాన కంఠ మాధుర్యం, గాన చాతుర్యం శాస్త్రీయ సంగీతానిమానులను ఉర్రూతలూగించి చిరస్మరణీయమైన గాథగా నిలిచింది.

ఫిలిప్స్ ప్రపంచ ప్రఖ్యాతిజెందినది. ఫిలిప్స్ నమ్మకమైనది. భారతదేశంలో ఫిలిప్స్ మాత్రమే వీటిని నివేదించ గలుగుతున్నారు: ■ విశిష్టమైన 'నోవోసోనిక్' లక్షణాలు ■ ఆధునిక 'లా-లైన్' డిజైన్ ■ దేశమంతటా ఎక్కడికక్కడ ప్రత్యేక డీలర్లు ఫిలిప్స్ ఫ్యాక్టరీలలో ప్రత్యేక శిక్షణ పొందినందున నమ్మకంగా, జాగ్రత్తగా మరమ్మత్తుచేసి మీకు తోడ్పడుతారు.

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో

PHILIPS

విశిష్టమైన రకము ★ అనేక నమూనాలు

JWTPHR 1666



సెలెక్ట్ (మద్రాసు) లో

3 వ మరియు

ఆఖరి వారం

రోజు మ॥ 2-45 సా॥ 6-15 & 9-45 గంటలకు

ప్రసాద్ ప్రొడక్షన్స్ వారి

బేటి బేటా

సంగీతం: శంకర్ జైకిషన్

దర్శకత్వం: ఎల్. వి. ప్రసాద్

అశ్వరాజా పిక్చర్స్

శ్రీ సత్యనారాయణ మహాత్మ్యం

—వాణి రిలీజ్

KHODIYAR POTTERY WORKS LTD.

SIHOR (GUJARAT)

మెసర్స్ పరశురాం పొటరీ హౌస్

16, మెమోరియల్ హాల్ వీధి, మద్రాసు-3.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor P.SriRamulu, Phone Madras 22244&21747; Hyderabad. 42703.